# ముగిసిన తొలి విడత పోలింగ్

మొదటిపేజీ తరువాయి..
ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న తొలివిడత లోక్ సభ ఎన్నికలలో సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకుని.. ఓటు అనే అస్త్రంతో మీ నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. పళనిస్వామి సేలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే తమిళనాడు మాజీ సీఎం రామాంతపురంలో ఓటు వేయగా.. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, శివకార్తికేయన్ చెన్నైలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం శివగంగలో, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఉత్తుపట్టిలో, మాజీ గవర్నర్ తమిళిసై సాలిగ్రామంలో, నటుడు అజిత్ కుమార్, ధనుష్, ప్రభు గణేశన్ చెన్నైలో ఓటేశారు. రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ జయపురలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ కోయంబత్తూరులో, బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హరిద్వార్ లో ఓటేశారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది.

మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. నాగ్‌పూర్‌లో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాధారణ పౌరులతో పాటు సినీనటులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే నాగ్‌పూర్‌లో ఓటు వేసారు.కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన జ్యోతి.. అందరితో పాటు క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జ్యోతి అన్నారు. దేశ పౌరులుగా ఓటు వేయడం అందరి బాధ్యత అని చెప్పారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. తాను చదువుకున్న స్కూల్‌లోనే ఓటు వేశానని అన్నారు జ్యోతి. 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. 21 రాష్ట్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవగా..ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. సాధారణ వ్యక్తులతో పాటుగా క్యూ లైన్లలో నిల్చొని ఓటు వేస్తున్నారు. కాగా, తొలి విడత ఎన్నికల్లో 1625 మంది అభ్యర్థులు బరిలో దిగగా.. వీరిలో 1491 మంది పురుషులు, 134 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. మొత్తం 16.63 కోట్ల మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అయితే అన్ని ప్రాంతాల్లో సవ్యంగానే ఓటింగ్ జరుగుతుండగా మణిపూర్ లో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. థమన్‌పోక్పిలోని పోలింగ్ బూత్ వద్ద కొందరు దుండగులు తుపాకులతో కాల్పులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఓటర్లు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు..ఈ మేరకు తొలి దశ ఎన్నికల్లో మణిపూర్‌లోని 2 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించారు అధికారులు.

ఇన్నర్ మణిపూర్, ఔటర్ మణిపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకే ఓటింగ్ మొదలైంది. పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు భారీగానే తరలివచ్చారు. ఈ నేపథ్యంలో మొయిరాంగ్ సెగ్మెంట్‌లోని థమన్‌పోక్పిలో గల పోలింగ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు తుపాకుల కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది. కొందరు దుండగులు పలు రౌండ్ల కాల్పులు జరిపగా.. స్థానికులు వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురై పోలింగ్ బూత్ నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాల్పులకు పాల్పడిన వారికోసం సమీపంలో గాలిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నాగాలాండ్‌లో అరుదైన రికార్డు నెలకొంది. రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక ఎంపీ సీటుకు శుక్రవారం నాడు పోలింగ్ జరిగింది. అయితే, ఈ పోలింగ్‌కు ఆరు జిల్లాల ప్రజలు దూరంగా ఉన్నారు. ఈ ఆరు జిల్లాల్లో ఉన్న నాలుగు లక్షల ఓటర్లలో ఒక్కరంటే ఒక్కరు కూడా ఒంటి గంట వరకు ఓటు వేసేందుకు రాకపోవడం గమనార్హం. ఆరు జిల్లాలు కలిపి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న తమ డిమాండ్‌ను పరిష్కరించకపోవడం వల్లే ఈ రోజు జరిగే ఓటింగ్‌కు దూరంగా ఉండాలని ది ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో ఆ ఆరు జిల్లాలోని ప్రజలు ఎవరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాలేదు. ఇక, ఈ ఆరు జిల్లాల్లో ఈఎన్‌పీవో పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించడంతో.. ఆరు జిల్లాలతో కలిపి ఫ్రాంటియర్ నాగాలాండ్ టెరిటరీ ఏర్పాటు చేయాలని ఈఎన్‌పీవో పోరాటం చేస్తుంది. మొత్తం ఆరు గిరిజన సంఘాలు కలిసి ఈఎన్‌పీవోను ఏర్పాటు చేశాయి. ఇక, ఈఎన్‌పీవో ప్రత్యేక రాష్ట్ర హోదా - ఫ్రాంటియర్ నాగాలాండ్ - 2010 నుంచి డిమాండ్ చేస్తోంది. మోన్, ట్యూన్‌సాంగ్, లాంగ్‌లెంగ్, కిఫిర్, షామటోర్, నోక్లాక్ అనే ఆరు జిల్లాలతో కూడిన తమ ప్రాంతం అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడిందని వారు పేర్కొంటున్నారు. 60 మంది సభ్యులున్న నాగాలాండ్ అసెంబ్లీలో ఈఎన్‌పీవో ప్రాంతంలో 20 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## కొనసాగిన నామినేషన్ల సందడి

**మొదటిపేజీ తరువాయి..**
నుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభకు మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా తొలి విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక రెండో విడత, మూడో విడత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌ల పక్రియ కూడా ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల నామినేషన్‌ల పక్రియ మొదలైంది. నాలుగో విడతలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లోని అన్ని లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆంధప్రదేశ్ అసెంబ్లీకి కూడా నాలుగో విడత లోక్‌సభ ఎన్నికలతోపాటే మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. నాలుగో విడత లోక్‌సభ, ఆంధప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 25 వరకు నామినేషన్‌ల పక్రియ కొనసాగనుంది. అందులో భాగంగానే ఇవాళ కిషన్‌రెడ్డి,ఓవైసీలు





నామినేషన్ దాఖలు చేశారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ నామినేషన్ వేశారు. శుక్రవారం ఆయన తన అనుచరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానిక వెళ్లారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అసదుద్దీన్ తన తండ్రి సలావుద్దీన్ ఒవైసీ మరణించినప్పటి నుంచి హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. తాజాగా ఇప్పుడు మరోసారి నామినేషన్ వేశారు. అసదుద్దీన్‌పై బీజేపీ తరఫున మాధవీలత బరిలో దిగుతున్నారు.

## కేంద్రం నుంచి రూ.10 లక్షల కోట్లు వచ్చింది అక్షరాలా అబద్ధం

**మొదటిపేజీ తరువాయి..**
కేంద్ర ప్రభుత్వం పదేండ్లల్లో ఇచ్చిన రూ.10 లక్షల కోట్లు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పు రూ.7లక్షల కోట్లు ఏమైనామో వారే చెప్పాలన్నారు. శుక్రవారం హైదరాబాద్, బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో టీయుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గత ప్రభుత్వం రూ.3690 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పిందన్నారు. కానీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధుకు రూ.7 వేల కోట్లు కేటాయించామని, ఎన్నికల కమిషన్ అనుమతి ఇస్తే రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పారు. ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో వడ్డీలు, అప్పులు కలిపి మొత్తం 26,374 కోట్లు చెల్లించాం. పెండిరగ్ బిల్లులను ప్రాధాన్యతాక్రమంలో చెల్లిస్తు న్నాం. రైతులకు రూ.5575 కోట్లు రూపాయలు వారి ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేశామన్నారు. మిగత 5 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నట్టు చెప్పారు.

రాష్ట్రానికి కొత్త విద్యుత్తు పాలసీ అవసరముంది

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్తు రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి కృషి చేయలేదన్నారు. రూ.20 చొప్పున యూనిట్ కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజల మీద భారం మోపిందన్నారు. పవర్ ఎక్స్ఛేంజ్‌లో పీక్ హవర్స్ కోసం యూనిట్‌కు రూ.10 చొప్పున మాత్రమే తమ ప్రభుత్వం పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నదని వివరించారు. తమ ప్రభుత్వం రానున్న రోజుల్లో పర్యావరణ హితమైన, చవకైన రినోవేబుల్ ఎనర్జీని రాష్ట్ర ప్రజలకు అందించడానికి కొత్త విద్యుత్తు పాలసీ తీసుకురావడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవని, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. గత నెల 8న 15,623 మెగావాట్ల పీక్ డిమాండ్ అందించడం జరిగిందన్నారు. 2030 నాటికి 30వేల మెగావాట్ల పీక్ డిమాండ్ అందించడానికి ప్రణాళికలు రూపొందించుకొని తగిన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిరచారు. విభజన చట్టంలో 4 వేల మెగావాట్ల ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కేటాయించినప్పటికీ 10 ఏండ్లు అధికారంలో ఉండి విస్మరించి, తెలంగాణకు గుదిబండగానున్న యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటులను ప్రారంభించిన బిఆర్ఎస్ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఎన్టీపీసీ విద్యుత్తు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు సోలార్ విద్యుత్తును యూనిట్‌కు రూ.5.59 చొప్పున అందించడానికి టెండర్లు వస్తున్న నేపథ్యంలో యూనిట్‌కు రూ.8 నుంచి రూ.9 చొప్పున ఖర్చు అయ్యే ఎన్టీపీసీతో పీపీఏ చేసుకోవడం లేదని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపకుండా తక్కువ ధరకు గ్రీన్ ఎనర్జీ అందించే సోలార్, పంప్డ్ స్టోరేజీ, సాలిడ్ వేస్ట్, విండ్ పవర్ ఇచ్చే విధంగా కొత్త పవర్ పాలసీని తీసుకురావడానికి కార్యచరణ ప్రారంభమైందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస ప్రభుత్వానికి ఐదేళ్లు డోకా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అధికారంలోకి రాగానే మొదటి బడ్జెట్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ భవనాల నిర్మా ణాలకు రూ.4 వేల కోట్లు కేటాయించామన్నారు. త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకు రావడానికి ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. విద్య హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రయివేటు, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు.

### పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాము

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమ లు చేస్తాము. ఎన్నికల కోడ్ తరువాత పాదయాత్ర చేసిన ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతుల ఆత్మహత్యలపై రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. సంక్షేమానికి వెచ్చించే నిధులను దుబారాగా చూడొద్దన్నారు. ప్రాధాన్యతా క్రమంలోనే ఆర్థిక శాఖ నుంచి పెండిరగ్ బిల్లులు విడుదల చేస్తున్నట్టు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

## తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తాం..

**మొదటిపేజీ తరువాయి..**
రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్తులోనూ అదే క్రమశిక్షణతో సికింద్రాబాద్ నియోజక వర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి సేవ చేస్తాను. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, డ్రిరకింగ్ వాటర్ కోసం బోర్ వెల్స్, ఓపెన్ జిమ్స్, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, పార్కుల నిర్మాణంతో పాటు అనేక రకాలుగా అభివృద్ధి చేశాం. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్నాను. నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. చివరి శ్వాస వరకు కాషాయ జెండా ఎత్తుకునే పనిచేస్తాను. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీకి ఏ సీటులోనూ డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే ప్రధానమైన పోటీ..

వందరోజుల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కులేదు. గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని నిలదీయండి. బీఆర్ఎస్ పార్టీ ఒక సీటు గెలిచినా ప్రజలకు లాభం లేదు.. ఒక సీటు ఓడినా నష్టం లేదు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ శకం ముగిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ నిలబడుతుంది. కాంగ్రెస్ హామీలు, గ్యారంటీలు అమలు చేసేలా ప్రజల తరఫున పోరాటం చేస్తాం. తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడమే ఏకైక లక్ష్యమని, 17 సీట్లలో అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.

### ప్రజాశ్రేయస్సే కిషన్‌రెడ్డి అజెండా

ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 2004 నుంచి 2018 వరకు కిషన్‌రెడ్డి, తాను ఎన్నికల్లో ఏనాడు ఓటమి లేకుండా విజయం సాధించాం. తనకు వ్యక్తిగత అజెండా లేదని, పార్టీ, ప్రజల శ్రేయస్సే ముఖ్యమని చెబుతుండేవారు. కేంద్రమంత్రి అయిన తర్వాత కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల ముందు నివేదిక ఇచ్చారు.

సికింద్రాబాద్ చైతన్యానికి మారుపేరు. ఒకనాడు భారత దేశంలో సెవెన్ సిస్టర్ స్టేట్స్‌లో ప్రశాంతత లేకుండా ఉండేది. అభివృద్ధి జరగలేదు. కానీ, మోదీ ప్రధానమంత్రి అయ్యాక కిషన్ రెడ్డికి 7 రాష్ట్రాల బాధ్యతలు అప్పజెప్పారు. వాటిని గొప్పగా అభివృద్ధి చేసి చూపించా రు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రతి మనిషి కష్టాలు తెలిసిన వ్యక్తి. ఆయనకు కులం, మతం రంగులేదు.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కిషన్‌రెడ్డిని మరోసారి అద్భుత మెజారిటీతో గెలిపించా లని కోరుకుంటున్నా.

### కిషన్‌రెడ్డి విజయాన్ని ఆపలేరు

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ కిషన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రావటం సంతోషంగా ఉంది. నామినేషన్ ర్యాలీ విజయోత్సవ సభలా కనిపించింది. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజక వర్గంలో బీజేపీ గెలుపు ఇప్పటికే నిర్ధారణ అయింది. తెలంగాణలో 17 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయ బాటలో దూసుకెళుతున్నారు. మోదీ చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలే కోకొల్లలుగా చెప్పుకుంటున్నారు. ఆయన ప్రభంజనాన్ని నిలువరించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయి. ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే తిరగబడి కూలగొడుతారు. అవినీతి, కుటుంబ రాజకీయాలుకు మారుపేరు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. కిషన్ రెడ్డి ఐదేళ్లలో సికింద్రాబాద్ పార్లమెంటులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీగా కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

### న్యాయం, అన్యాయానికి మధ్య యుద్ధం

ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఒక వైపు న్యాయం.. మరోవైపు అన్యాయానికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఒకవైపు... కాంగ్రెస్ అలియాస్ ముస్లిం లీగ్ పార్టీ ఒకవైపు ఉందన్నారు. నలుగురు ఎంపీలుంటేనే తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు తీసుకొచ్చాం.. ఈసారి 12 మంది ఎంపీలు ఉంటే రూ.30 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్రానికి తీసుకొచ్చి అభివృద్ధి చేసు కోవచ్చన్నారు.

### అపూర్వ విజయం అందించాలి

మాజీ మంత్రి కృష్ణయాదవ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ వేయనున్న సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మాండమైన ర్యాలీగా తరలివచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఓటర్లు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అత్యధిక శాతం ఓట్లు బీజేపీకి వచ్చేలా అపూర్వ విజయం అందించాలని పిలుపునిచ్చారు.

## కేడీ, మోడీ ఇద్దరూ తోడుదొంగలు..

**మొదటిపేజీ తరువాయి..**
కేసీఆర్ మోసం చేశారు.. మా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. అప్పుడే రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చలేదు దిగిపొమ్మంటున్నారు. దిగిపోవడానికి ఇక్కడున్నది అల్లాటప్పా వ్యక్తి కాదు.. రేవంత్ రెడ్డి...కేసీఆర్.. నన్ను దింపడం నువ్వు కాదు కదా..నీ అయ్యతరం కాదు. మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసి పేదవాడి బిడ్డల కళ్లలో ఆనందం చూశాం. ఆగస్టు 15లోగా 2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు.

### భద్రాద్రి రాముడి సాక్షిగా నేను మాట ఇస్తున్నా...

పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి మీ రుణం తీర్చుకునే బాధ్యత మాది..వచ్చే పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి తీరుతాం..బలరాం నాయక్‌ను రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## 22 నుంచి కెసిఆర్ బస్సుయాత్ర

**మొదటిపేజీ తరువాయి..**
అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు.

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

## ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం

**మొదటిపేజీ తరువాయి..**
ప్రత్యేక కోర్టు జడ్జి నమోదు చేసుకున్నారు. దీంతో మద్యం వ్యవహారంలో సీబీఐ, ఈడీ వేర్వేరుగా నమోదు చేసిన 2 కేసుల్లోనూ శరత్‌చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారినట్లయింది. ఢిల్లీ మద్యం వ్యవహారం కేసులో ఇటీవల ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారంటూ సీబీఐ కోర్టుకు తెలిపింది. శరత్ చంద్రారెడ్డిని రూ.25 కోట్లు కవిత డిమాండ్ చేశారని న్యాయస్థానానికి వివరించింది. ఈ నెల 23వరకు సీబీఐ కోర్టు కవితకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

## చేనేత కార్మికులకు అండ

**మొదటిపేజీ తరువాయి..**
ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని సూచించారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు మరియు సైజింగ్ కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపులకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

## హైటెన్షన్ వైరు ఇక్కడ...
## పట్టుకుంటే కాకిలా మాడిపోతావ్!

**మొదటిపేజీ తరువాయి..**
మళ్లీ ఆయనకు ఎందుకు ఓటు వేయాలి? శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేస్తే ఏం ఉపయోగం? అని ప్రశ్నించారు. కేటీఆర్..నీ అయ్య ఆరోగ్యం కూడా అనుం చెడ్డది.కారును బండకేసి కొట్టారు.. వంద మీటర్ల లోతులో బొందపెట్టారు. ఇంకా కేసీఆర్ పొంకనాలు కొడుతున్నాడు.. పిట్టల దొర 20 మంది ఎమ్మెల్యేలు టచ్ ఉన్నరని చెబుతున్నాడు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గొర్రెల మంద..తోడేళ్లలా కొట్టుకుపోతామని అనుకుం టున్నావా? చిటికె కాదు.. మిద్దెక్కి దప్పు కొట్టు.. నీ దగ్గర ఎవరు ఉంటరో చూడు..కాపాలా ఉంది ఇక్కడ రేవంత్ రెడ్డి.. ప్రయత్నం చేసి చూడు.. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం.. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ వైర్ రేవంత్ రెడ్డి ఉన్నడు ఇక్కడ.. వచ్చి ముట్టుకో.. కాకిలా మాడిపోతావ్. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఉంటారో లెక్క పెట్టుకో ...

### ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేస్తా

మక్తల్, నారాయణపేట, కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువచ్చాం..ఉమ్మడి జిల్లాలో అనేక విద్యాసంస్థలను తీసుకువచ్చాం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 30 వేల కోట్ల కేంద్రం నుంచి రాబట్టడానికి ఒత్తిడి తీసుకువచ్చాం.. పాలమూరులో కాంగ్రెస్‌ను ఓడించాలని గద్వాల నుంచి దొర సాని బయలుదేరింది..మీ గద్వాల గడీల ముందు బానిసలుగా బతకదల్చుకోలేదు.. మీ జాతకం, మీ రంగు, నీతి జాతి మాకు తెలుసు ఆగస్టు 15 లోగా ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేసే బాధ్యత నాది.. పార్లమెంటులో కొట్లాడి వర్గీకరణ సాధించే బాధ్యత మాది.. 30 ఏళ్ల వర్గీకరణ సమస్యకు శాశ్వతం గా పరిష్కారం చూపించే బాధ్యత మాది..పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, సమస్యలు పరిష్కారం కావాలన్న ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డి.కె.అరుణ గెలిచినా జిల్లాకు ఏం ఉపయోగం ఉండదు. మహబూ బ్‌నగర్‌లో ఎలాగైనా గెలు స్తాం..అయినా నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.. మహబూబ్ నగర్‌లో లక్ష మెజారిటీకి ఒక్క ఓటు కూడా తగ్గొద్దు..నాగర్ కర్నూలులో కూడా లక్ష మెజారిటీ రావాలి... రాష్ట్రంలో 14 సీట్లు గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు

### క్షిపణి దాడులు చేసిన ఇజ్రాయిల్

**టెహ్రాన్,ఏప్రిల్19(వెలుతురు):** ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజయవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది! తాజా పరిణామాలు పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.



## భువనగిరి బిజెపి పార్లమెంటరీ అభ్యర్థిగా మొదటి నామినేషన్ సెట్ వేసిన బూర నర్సయ్య గౌడ్

**భువనగిరి వెలుతురు ఏప్రిల్ 19:**
శుక్రవారం రోజున భువనగిరి బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ బూర నర్సయ్య గౌడ్ గారు మొదటి నామినేషన్ సెట్ వేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి నామినేషన్ సమర్పించడం జరిగింది, భువనగిరి బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కోళ్ల బిక్షపతి దళిత నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలం
# ఎనిమిది గ్రామాల్లో ఐడీ దాడులు


**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండలం డీపీవో,యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో ఎస్హెచ్ఓ, రామన్నపేట డీటీఎఫ్,యాదాద్రి,ఎస్హెచ్వో మోత్కూర్,భువనగిరి,ఆలేరు, బృందాలు నారాయణ




పురం మండలంలోని కొర్రతండా,డాకు తండ,సీత్యతండా,రాధానగర్ తండ,అంగోతు తండ,పొర్లగడ్డ తండా,నారాయణపురం మండలంలోని 8 గ్రామాల్లో ఐడీ దాడులు నిర్వహించారు.కేసులు మరియు 68 లీటర్ల ఐడీ మద్యం,35 కిలోల బెల్లం,మరియు 2200 లీటర్ల వాష్,ను ధ్వంసం చేసి,3ముగ్గురు వ్యక్తులను అక్కడికక్కడే అరెస్టు చేశారు.

## ఏంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్‌లు గుర్రాల పరమేష్, మిరియాల వెంకన్న


**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 19:**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల





పరమేష్ మరియు మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అల్లెంకి సంతోష్ రాజ్...

**కరీంనగర్ పట్టణం వెలుతురు ఏప్రిల్ 19:**
బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా కరీంనగర్ పట్టణానికి చెందిన అల్లెంకి సంతోష్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం రోజున నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకం తో బిజెపి కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సంతోష్ రాజ్ తెలిపారు. కరీంనగర్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి , ఇది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తానన్నారు.







## ఎకరాకు రూ.14 వేల బోనస్
# ఎందుకివ్వడం లేదు?

- తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు ఎందుకు కొనడం లేదు?
- ఎన్నికల తరువాత రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?
- ప్రజాసమస్యలను దారి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నయ్
- ఇండియన్ పొలిటికల్ లీగ్ లో ఐపీఎల్ కప్ మోదీదే
- తెలంగాణలోనూ టీపీఎల్ కప్ బీజేపీదే..
- కరీంనగర్ లో భారీ మెజారిటీతో గెలవబోతున్నా..
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలారాజెండా, అజెండాలను పక్కనపెట్టండి
- దేశ రక్షణ కోసం పాటుపడుతున్న మోదీకి మద్దతివ్వండి
- కోర్టులపై అభాండాలు వేయడం నీచం
- పొన్నం వ్యాఖ్యలు ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే
- న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి
- బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ ఇష్టానుసారం మాట్లాడితే ఎలా?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన హుస్నాబాద్‌కు చెందిన పలువురు తాజీ మాజీ సర్పంచులు
- కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్

**హుస్నాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
"అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ లెక్కన ఒక్క ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల వడ్లకు రూ.14 వేల చొప్పున బోనస్ ఇవ్వాలి. దీంతోపాటు తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు కొంటామని హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు వడ్లు కొనాలి. ఇవేవీ చేయకుండా ఎన్నికల తరువాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెవరు?"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ నియోజక వర్గంలోని బీఆర్ఎస్‌కు చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులతోపాటు ఆ పార్టీ నేతలు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఏమన్నారంటే...

హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన తాజా మాజీ సర్పంచులు బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో సర్పంచుల పరిస్థితి దారుణంగా మారింది. చేసిన పనులకు బిల్లులు రాక, నిధులి వ్వకపోవడంతో సర్పంచులు చాలా మంది ఆత్మహత్య చేసుకున్నారు..

సర్పంచుల బాధలను ప్రపంచానికి తెలియజేసిన పార్టీ బీజేపీ. సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని నేను స్వయంగా గత సీఎంకు, ప్రస్తుత సీఎంకు లేఖలు రాసిన. సర్పంచుల సమస్యలపై పోరాటం చేసిన గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ తేడా ఏమీ లేదు. నిధులివ్వడం లేదు... ఈరోజు పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే అది కేంద్రంవల్లే. మోదీ ప్రభుత్వం పంచాయతీలకు నిధులివ్వడంవల్లే పంచాయతీ సిబ్బందికి జీతాలివ్వగలుగుతున్నారు..

అందుకే బీజేపీకి మద్దతిచ్చేందుకు తాజా మాజీ సర్పంచులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది.

ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు భారతదేశానికి అతిపెద్ద పండుగ పార్లమెంట్ ఎన్నికలే. ఈ పండుగలో భాగంగా ఈరోజు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో 102 ఎంపీ స్థానాలకు తొలి విడత పోలింగ్ ముగిసింది. పోలింగ్ లో పాల్గొని ఓటేసిన వారందరికీ భారతీయ జనతా పార్టీ పక్షాన అభినందనలు. తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ సహా ఎన్నికలు జరిగిన పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్ సరళితోపాటు మాకు వచ్చిన ఫీడ్ బ్యాక్ ప్రకారం.. ఆయా రాష్ట్రాల్లో ఊహించిన దానికంటే బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నట్లు తెలిసింది.

దీనికి కారణం దేశమంతా నరేంద్రమోదీ గాలి వీస్తుం డటమే కారణం. మోదీ లేని దేశాన్ని ఎవరూ ఊహించుకోలేకపోతున్నారు. దేశానికి రక్ష మోదీనే అని చిన్న పిల్లవాడి మొదలు ముసలి తాతల వరకు అందరూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు.. బీజేపీకి 370 సీట్లకు పైగా రావడం ఖాయమైంది. ఎన్డీఏ కూటమికి 4 వందల కంటే ఎక్కువ స్థానాలు రావడం తథ్యం.

ఈ విషయం తెలిసిన తరువాత కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్. తెలంగాణలో ఆ పార్టీలకు చాలాచోట్ల డిపాజిట్లు గల్లంతు కాబోతున్నాయనే భయం పట్టుకుంది. అందుకే రెండు పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ చర్చను పక్కదారి పట్టిస్తున్నయ్..

కాంగ్రెస్ నుండి 20 మందికిపైగా ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు.. ఏడాదిలోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ అంటుంటే బీఆర్ఎస్ నుండి 25 మందికిపైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నారు. బీఆర్ఎస్ దుకాణం మూతపడటం ఖాయమని సీఎం అంటున్నడు..

వీళ్ల మాటలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారనే సోయి కూడా లేకుండా మాట్లాడుతున్నరు. ఒకవైపు రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బంది పడుతున్నరు. తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లను కొనాలని, కనీస మద్దతు ధరకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, 2 లక్షల రుణమాఫీ చేయాలని అడుగుతున్నరు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నరు చాలాచోట్ల పంట నష్టపోయి అల్లాడుతున్న రైతులు నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నరు..

అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ లెక్కన ఒక్క ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల వడ్లు వస్తాయి. ఈ లెక్కన ఎకరాకు రూ.14 వేల చొప్పున బోనస్ ఇవ్వాలి. దీంతోపాటు తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు కొంటామని హామీ ఇచ్చారు.. మరి బోనస్ ఇవ్వకుండా, తాలు, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనకుండా ఎన్నికల తరువాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెవరు?

కానీ కాంగ్రెస్ కు వీళ్ల గురించి పట్టించుకునే తీరిక లేదు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ కు ప్రజాసమస్యలపై నిలదీసే టైం కూడా లేకుండా పోవడం సిగ్గు చేటు%ా

ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ నేను అప్పీల్ చేసేదొక్కటే మీ గురించి పట్టించుకునే తీరిక లేని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను మీరెందుకు పట్టించుకుంటారు? తగిన గుణపాఠం చెప్పాలని కోరుతున్నా...

మీకోసం నిరంతరం కొట్లాడిన పార్టీ బీజేపీ. లాఠీ దెబ్బలు తిన్నది బీజేపీ. కేసులు ఎదుర్కొన్నది బీజేపీ. జైలుకు పోయింది బీజేపీ మీ కోసం నిరంతరం పోరాడే బీజేపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా.

బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు ఇస్తే లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి కి కోర్టు బెయిల్ ఇచ్చిందంటూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా గౌరవ న్యాయ స్థానాలపై కూడా అభాండాలు మోపడం నీచం. అధికారంలో ఉంటూ ఏది పడితే అది మాట్లాడతానంటే ప్రజలు సహించరు. ఇది ముమ్మాటికీ కోర్టు ఉల్లంఘనే. కోర్టుకు అవినీతిని ఆపాదించడం క్షమించరాని నేరం. కోర్టులపై, చట్టాలపై వాళ్లకు గౌరవం లేదు.. ఎంతో మంది కాంగ్రెస నేతలు కూడా జైలుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారు.. అంత మాత్రాన కోర్టుపై అవినీతి అభాండాలు వేస్తారా? దీనిపై పార్టీ నాయకత్వంతో చర్చించి న్యాయపరమైన పోరాటం చేస్తాం...





## హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించండి

**పొన్నం మతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు**

**కాంగ్రెస్ నాయకులు కూడా భయపడే పరిస్థితి నెలకొంది**

**బండి సంజయ్‌కు వినతి పత్రం ఇచ్చిన హుస్నాబాద్ తాజా మాజీ సర్పంచులు**

**హుస్నాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించాలని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కోరారు. శుక్రవారం రోజున కరీంనగర్ కు విచ్చేసిన పలువురు తాజా మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు వినతి పత్రంలో ఏముందంటే.

"అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత నుండి హుస్నాబాద్ నియోజకవర్గంసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ముఖ్యంగా మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. పిచ్చి పిచ్చి చేష్టలతో భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. వెధవ, ముండాకొడకాఅంటూ రాయలేని భాషలో బూతులు తిడుతున్నారు. సొంత పార్టీ నేతలు కూడా పొన్నం ప్రభాకర్ గారి వద్దకు వెళ్లాలంటనే భయపడే పరిస్థితి నెలకొంది. తన వద్దకు వచ్చే వాళ్లను కూడా కొడుతూ భయపెడుతున్నారు. పొన్నం ప్రభాకర్ గారి తీరును చూస్తుంటే ఆయన మతి స్థిమితం కోల్పోయినట్లుంది ఆయన మెప్పు పొందేందుకు మరికొందరు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే తీరులో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. ఇలాంటి వారికి మానసిక చికిత్స అవసరమని భావిస్తున్నాం.

కరీంనగర్ జిల్లా సమీపంలో ఎక్కడా మెంటల్ ఆసుపత్రి లేదు ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెంటల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందిగా మనవి" అని పేర్కొనడం గమనార్హం.

## రామాయణంలో రాముడే కథానాయకుడు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:**
శుక్రవారం రోజున గీత ఫౌండేషన్, గో ప్రచారక సేవా సమితి, కుసుమ ధర్మన్న కళా పీఠం మరియు త్యాగరాయ గాన సభ సంయుక్తఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ వైభవం మరియు కవి సమ్మేళనంనిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాచస్పతి డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథానికి రాముడే కథానాయకుడు అని అన్నారు రామాయణమంతా కుటుంబ కథ రామాయణంలోని పాత్రలు నేటికీ ఈ సమాజంలో ఉన్నారు రాముడు లాంటివాడు అక్కడో ఇక్కడో కనబడతారు రామాయణంలో అడుగున వైదిక జీవనం కనబడుతుంది రామాయణం ఆదికావ్యం నేటి యువతకు రామాయణంలోని పాత్రలు అన్నదమ్ములు ఎలా ఉండాలో నేర్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి, విశిష్ట అతిథిగా గంట మనోహర్ రెడ్డి, దామోదర్ రావు, గో ప్రచారక సేవా సమితి అధ్యక్షులు కర్ణాకర్ గుప్తా, అంజనీ కుమారి, మోడల్ స్కూల్ జాన్ డైరెక్టర్ శ్రీమతి సరోజినీ దేవి, దాచేపల్లి దామోదర్ సుమారుగా ఒక 50 మంది కవులు శ్రీరాముని యొక్క గుణగణాలను కవిత రూపంలో ఆలకించారు కవి సమ్మేళనం నిర్వహణ డాక్టర్ రాధా కుసుమ సభా పర్యవేక్షకులు గీతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పి బడే సాబ్ సూచించారు



# సంపాదకీయం..

## రైతాంగ సమస్యలపై
## స్పష్టత లేని పార్టీలు!

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతు లుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలో కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫంల అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

## సివిల్స్‌లో తెలుగు మెరుపులు

దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు.

తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గ పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు.

ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్పుతున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి.

సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు.దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ళ వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు.అయితే ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన అనిశ్చితితో ఆ ఉద్యోగాలు వదిలి సివిల్స్‌కు దృష్టి మళ్లడం మూలంగా దక్షిణాది హవా ఇప్పుడే ప్రారంభమైందని చెప్పవచ్చు.

# ఇండియా కూటమి బలం ప్రదర్శించేనా?

ఇండియా కూటమి ఈసారి బలం ప్రద్శిస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి. జమిలి ఈ నినాదంతో నేఎన్నికలకు వెళ్లడానికి తొలుత బిజెపి పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రాంతీయ పార్టీల నేతలు బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదిపారు. ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. అయినా తాజా పరిణామాలను గమనిస్తే వారు కూడా ఏమంత బలంగా లేరని తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామనుకున్నా కాంగ్రెస్‌కు పెద్దగా అండ దొరకడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అన్న నినాదంతో అనేక పార్టీలు వెనకంజ వేస్తున్నాయి. అందుకే రాహుల్ కూడా మోడీ వ్యతిరేక నినాదాన్ని ఎత్తుకున్నారు. ఈ మేరకు బీజేపీ యేతర ప్రభుత్వాల సీఎంలతో మంతనాలు జరిపినా పెద్దగా ఫలితం కానలేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ లాంటి వారు భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచేలా యూ టర్న్ తీసుకున్నారు. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా బిజెపికి కలసి వచ్చే అంశం. ఇప్పటికీ

ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో కాంగ్రెస్ కూటమి నేతలు ఉన్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను



కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని చర్చించాలి. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

# రాష్ట్రం నిప్పుల కొలిమి : జనం బెంబేలు

తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 – 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.

గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికాడంలంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు



పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి.


అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దూగొండి, చెన్నారావుపేట, సిద్ధిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# వారసత్వ ప్రదేశాలకు పర్యావరణ ముప్పు

2021లో గుజరాత్‌లోని దోలవీరా దేవాలయం, తెలంగాణలోని రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా రావడం జరిగింది. గతేడాది రవీంద్ర నాథుని శాంతి నికేతన్, కర్నాటకలోని హొయసాల దేవాలయం కూడా ఆ జాబితాలో చేరింది. భారత దేశంలోని ప్రపంచ వారసత్వ ప్రదేశాలైన తాజ్‌మహల్ అజంతా, ఎల్లోరా గుహలు, హంపి, సూర్య దేవాలయాలు కోణార్క్, పశ్చిమ కనుములు, ఎర్రకోట, కజిరంగా అభయారణ్యం, కాంచన జంగ జాతీయ పార్కు లాంటివి పర్యాటకులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలోని రామప్ప ఆలయం ప్రపంచ వారసత్వం సంపదగా గుర్తింపు పొందడం మనకు గర్వకారణం.ఇది ఆనాటి కాకతీయుల వాస్తు, శిల్ప రీతికి తలమానికం.

శ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, పరిపాలనను ప్రతిబింబించే 'పురాతన కట్టడాలు' ప్రపంచ వ్యాప్తంగా అనేకం ఉన్నాయి. ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో ఆధ్వర్యంలో 'ప్రపంచ వారసత్వ ప్రదేశాల' గుర్తింపు, నిర్వహణ జరుగుతుంది. ప్రపంచ దేశాల వారసత్వ సంపద పరిరక్షణకై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ పురాతన కట్టడాలు స్థలాల పరిరక్షణ సంఘం సంయుక్తంగా ఆఫ్రికాలోని ట్యునీషియాలో 1982 ఏప్రిల్ 18న సమావేశం నిర్వహించింది. ఆ రోజును ప్రతి ఏటా ప్రపంచ వారసత్వ దినోత్సవం గా జరుపుకొంటారు. ఈ సంవత్సరం వైవిధ్యతను కనుగొని అనుభవించు (%ఎఱంఎశీజవతీ ఖఱఎ వఱజూవతీంవఅఎవ ఎఱజవతీంఱఎం%) అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం జరగనుంది. యునెస్కో మానవాళికి అత్యుత్తమ విలువగా పరిగణించబడే విలక్షణమైన సాంస్కృతిక లేదా భౌతిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను గుర్తించి ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చుతుంది.

ముఖ్యంగా వివిధ దేశాల వైవిధ్యమైన అడవులు, పర్వతాలు, సరస్సులు, ఎడారిలు, కట్టడాలు, నగరాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడతాయి. ఒక దేశ సాంస్కృతిక సంపదను పరిరక్షిస్తూ ఆ దేశ వారసత్వాన్ని భావితరాలకు అందించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా యునెస్కో వారసత్వం ప్రదేశాలలో 993 సాంస్కృతిక, 227 సహజ సిద్ధ, 39 మిశ్రమ స్థలాలుగా గుర్తించింది. వీటిలో 42 భారత్ కలిగి ప్రపంచ వారసత్వ ప్రదేశాలు కలిగిన దేశాల జాబితాలో ఆరవ స్థానాన్ని ఆక్రమించింది. భారతదేశంలో పురాతన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే వారసత్వ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. సింధు నాగరికత, బౌద్ధ, అశోకుని కాలం నుంచి మొదటగా చారిత్రక నిర్మాణాలు, శిల్పకళ సంపద ఆరంభమైనది.



ఇవన్నీ లౌకిక కట్టడాలు. అనంతర రాజుల శిల శాసనాలు, గుహలు , దేవాలయాలు, కోటలు వంటి కట్టడాలు మన చారిత్రక వారసత్వ సంపద గొప్ప నిదర్శనాలు. నేడు భారతీయ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలకు, కళా వైభవానికి పట్టుకొమ్మలుగా నిలుస్తున్న పురాతన కట్టడాలు వివిధ కారణాలతో కళను కోల్పోతున్నాయి.

పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, కాలుష్యం, అక్రమ నిర్మాణాలు, భద్రతలేమి, సహజ విపత్తులు, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటివి దీనికి ప్రధాన కారణం. ఆగ్రాలోని పాలరాతితో నిర్మించిన తాజ్‌మహల్‌కు 'నిర్లక్ష్యం, కాలుష్యం' కలగలిసి ఈ అద్భుత నిర్మాణం మనుగడకే ముప్పుగా మారాయి. భారత దేశపు విశ్వవిఖ్యాత కట్టడం భవిష్యత్తు పట్ల కేంద్ర, రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యాన్ని సైతం సుప్రీం కోర్టు విమర్శించింది. తెలంగాణలోని వరంగల్ రామప్ప దేవాలయం కూడా సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్టింగ్ పనులతో ప్రమాదం పొంచి ఉంది. మన దేశంలో పురాతన ప్రదేశాల నమోదు, పరిరక్షిణపై నిర్లక్ష్యం కనిపిస్తోంది. పురావస్తు శాఖపై చిన్నచూపు ఉంది. భారతీయులకు తమ ఇతిహాసాల మీద ఉన్న శ్రద్ధ, చరిత్ర మీద లేదనే విమర్శ ఉంది.

మన రాజ్యాంగంలో సైతం ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలలో 'వారసత్వ సంపద పరిరక్షణ' అంతర్భాగంగా ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం వారసత్వ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా ప్రకటించి ఆర్థిక వనరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నది. వారసత్వ కట్టడాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 2015లో 'హృదయ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. గతేడాది దత్తత విధానంలో వాటి అభివృద్ధికి 'అడాప్ట్ ఎ హెరిటేజ్ 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ ప్రవేట్ – భాగస్వామ్యంతో స్మారక కట్టడాల అభివృద్ధికి కృషి చేయనున్నారు. అంతేకాకుండా 'దేఖో అప్నాదేశ్ పీపుల్స్ చాయిస్ 2024' పేరిట పర్యాటక శాఖ ఒక ఆన్‌లైన్ పోలింగ్‌ను ప్రారంభించింది.

దీంతో ఈ కట్టడాలు పర్యటకుల అవసరాల మేరకు అభివృద్ధి జరిగి, వాటిని వీక్షించేవారి సంఖ్య పెరగవచ్చు. మన పురాతన చారిత్రక కట్టడాలను దేశీయంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వీక్షించే అవకాశం లేకుండాపోతుంది.ప్రయాణం, వసతి ఖర్చే దీనికి ప్రధాన కారణం. వాస్తవంగా వాటి నిర్మాణంలో దేశీయంగా కోట్లాది పేద ప్రజల శ్రమదాగి వుంది. మన దేశంలో ఘనమైన చరిత్ర కలిగి ఇంకా వెలుగులోకి రాని చారిత్రక కట్టడాలు అనేకం ఉన్నాయి. ప్రపంచ దేశాల సమన్వయంతో వెలికితీసి వాటి రక్షణకు కృషి చేయాలి. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఇవి దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి ఆర్థికాభివృద్ధికి తోడ్పాడుతాయి. అంతేకాకుండా భవిష్యత్ తరాలకు మన చరిత్ర, సంస్కృతి చేరుతుంది.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):** లిచేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండల కేంద్రంలో బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ, కేంద్ర టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు హరికృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ బిజెపి యువ నాయకులు దోమ రమేష్ కుమార్ జోగు రమేష్ ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## నవాబుపేట్ మండలంలో వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం..

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
నవాబుపేట్ మండల సరిహద్దులో శుక్రవారం వాహనాల తనిఖీలు ఎస్సై భరత్ భూషణ్, పోలీస్ బృందం వాహన తనిఖీలు నిర్వహించారు. శంకర్పల్లి నుండి నవాబుపేట్ వస్తున్న మరుగు రవీందర్ రావు మొకిలా గ్రామం, శంకర్ పల్లి




మండలం అనే వ్యక్తి ఇన్నోవా టిఎస్ 09ఇ క్యు 0004 గల వాహనంలో కోటి ఐదు లక్షల (రూ. 1.0500,000) నగదును పట్టుకోవడం జరిగిందని నవాబుపేట్ ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు. నగదుకు సంబందించిన ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రీవియస్ కమిటీకి పంపించామన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయలకు మించి డబ్బులను తీసుకువెళ్లా రాదని తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల ఆ నగదును సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు..

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగ టీం వీఆర్ఆర్ సభ్యులు, కార్యాలయ




సిబ్బంది ఏర్పాటు చేసిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. అభిమానులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని గజమాలతో సత్కరించారు. అనంతరం టీం వీఆర్ఆర్ సభ్యులు భారీ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానానికి ఋణపడి ఉంటానని అన్నారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22న మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్

### మేడ్చల్ కలెక్టరేట్‌కు హజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మేడిపల్లి వెలుతురు:**
ఈ నెల 22వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ భవనంలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భాంగా నిర్వహించే భారీ బహిరంగ సభ స్థలాన్ని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ముజ్జియుద్దీన్, తూముకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతయిపల్లి లో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ మహమ్మద్ ఆస్థాక్‌కు విడిడిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌చే ఘన సన్మానం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
మట్టిలో మాణిక్యాలు ఉంటాయనడాని కి వికారాబాద్ జిల్లా నుండి సివిల్ సర్వీ సెస్ లో ఉత్తమ ర్యాంకులు సాదించిన మారుమూల గ్రామాల విద్యార్థులే నిద ర్శనమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్ లో సివిల్ సర్వీసెస్ లో జిల్లా నుండి ఉత్తమ ర్యాంకులు సాదించిన అభ్యర్థులకు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం (%ఎణణఖీ), చీబ్రా% ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఆస్థాక్ (770) ను జిల్లా కలెక్టర్ నారాయ ణ రెడ్డి,రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, విడిడిఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్, పలువురు విడిడిఎఫ్ ప్రతిని ధులు శాలువా, మెమెంటో, పూలమాల చే ఘనంగా సన్మానించారు. ఈ సంధ ర్భంగా ఆస్థాక్ తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్,విడిడిఎఫ్ ప్రతినిధులు అభినం దనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్న త స్థానానికి చేరి తల్లిదండ్రులకు, సమా జానికి సేవ చేయాలని ఆస్థాక్ కు తెలి పారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నుండి ఒకప్పుడు ఉస్మానియా యూని వర్శిటీలో పీజీ ర్యాంకు వస్తేనే సంబరపడే వారని, ఇప్పుడు సివిల్ సర్వీసెస్, గ్రూప్- %×,××%,ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఎం లాంటి ప్రముఖ కోర్సు లలో కూడా వికారాబాద్ జిల్లా విద్యార్థు లు సీట్లు,ఉత్తమ ర్యాంకులు సాదిస్తు న్నారని అన్నారు. వికారాబాద్ ప్రముఖ ఎడ్యుకేషనల్ హబ్ గా ,ప్రతిభావంతుల ను అందజేసే ప్రాంతంగా వికా రాబాద్ అభివృద్ధి సాదించాలని విడిడిఎఫ్ ఆశి



స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ ర్యాంకులు, సీట్లు సాదించిన వారిని విడిడిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానిస్థూ జిల్లా విద్యా ర్థులకు ప్రోత్సా హాన్ని ఇస్తూ, జిల్లా నుండి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సాదించేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లా నుండి భారీ సంఖ్యలో( 49) ఎస్ఐ లుగా ఎంపి కైన అభ్యర్థులను విడిడిఎఫ్ ఘనం గా సన్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విడిడిఎఫ్ ప్రతినిధు లు మారుతీ, తిరుపతిరెడ్డి, ఫక్రుద్దీన్, మానిక్ రెడ్డి, కేదార్ నాథ్, సుజిత్ మఠం లా, ఆస్థాక్ తల్లిదండ్రులు మహమ్మద్ జాఫర్,రిజ్వాన్ బేగం, పలువురు కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి

# గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్‌కు పంపాలి

### చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్

**నవాబు పేట్ (వెలుతురు న్యూస్):**
ఈసారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.
గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగు తున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మళ్లించే దిశగా కటపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.
గత డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి , ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ కు అధికారం లోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు మండల. అధ్యక్షుడు వెంకటయ్య,స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.



## చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి

# రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

**శంకర్‌పల్లి ఏప్రిల్ 19 (వెలుతురు):**
శంకర్‌పల్లి మండల,మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి, పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీతక్క నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ సారి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అద్యక్షులు ప్రకాష్ గుప్తా, మండల జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఏజస్ భాయ్, మండల కాంగ్రెస్ కార్యనిర్వాక అధ్యక్షులు మైసయ్య, మున్సిపల్ ప్రదాన కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నసురుద్దీన్ అందురి పెంటయ్య, కొండ పెంటయ్య, ఐఎన్టియూసి జాతీయ ప్రధాన కార్యదర్శి శేరి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి, మున్సిపల్ కార్యనిర్వాక అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, మాది సర్పంచ్



రాములు, కాశీనాథ్ గౌడ్, కౌన్సిలర్స్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ శ్రీనాథ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శంకర్, రైతు సంఘం అధ్యక్షులు యాదిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుల్కాపూర్ మోహన్ రెడ్డి, పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, ఇంద్రారెడ్డి, శివారెడ్డి, దయాకర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, కిష్టయ్య, జంగయ్య యాదవ్, బద్దం కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు అమృత, సుధాకర్ రెడ్డి, సర్తజ్, తలారి చంద్రశేఖర్, శ్రీకాంత్ ముదిరాజ్, రజినీకాంత్ గౌడ్, మల్లికార్జున్, సత్యం యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, రంగారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్, ఎన్ఎస్యూఐ అధ్యక్షులు సంజయ్, కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ పది సం.లు చూసింది ట్రయల్ మాత్రమే : బోసుపల్లి ప్రతాప్

**దేవరకద్ర, వెలుతురు:**
పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని రాష్ట్ర క్రమశిక్షణ ప్రబారి బోసుపల్లి ప్రతాప్ అన్నారు.
దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండల్ బూత్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర క్రమ శిక్షణ ప్రబారి బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ బిజెపికి ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని దేశంలో చేయవలసిన పనులు ఇంకా ఎన్నో ఉన్నాయని ఈ పది సంవత్సరాలు చూసింది ట్రైలర్ మాత్రమేనని దేశ భవిష్యత్తు, అభివృద్ధి, భారత్ విశ్వ గురువుగా మారాలంటే అది బిజెపి మోడీ ద్వారానే సాధ్యమైతుందని ప్రపంచ దేశ లందరూ విశ్వసిస్తున్నారని అన్నారు. అందుకు నిదర్శనం అసాధ్యం అనుకున్న 370 ఆర్టికల్ ద్వారా కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం లభించాయని, ముస్లిం మహిళలకు ట్రిపుల్ తల ద్వారా వారికి న్యాయం జరిగిందని, 500 సంవత్సరాల రామ మందిరం నిర్మాణం, నోట్ల రద్దు వంటి చరిత్రకమైన నిర్ణయాలు తీసుకుంటేనే బలమైన దేశంగా



మారవచ్చని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, ఎలక్షన్ అసెంబ్లీ ఇన్చార్జి జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన

# నూతన సమన్వయ కమిటీ సమావేశం

**మేడిపల్లి వెలుతురు:**

1. అధ్యక్షులు – పగడాల బాలరాజు
2. వర్కింగ్ ప్రెసిడెంట్ – వరికల శ్రీనివాస్
3. ప్రధాన కార్యదర్శి – ఉపేందర్ కూరెళ్ళ
4.కోశాధికారి – పెద్ది గిరీష్ శ్రీ వాస్తవ
5 .ఉపాధ్యక్షులు – దంతూరి నర్సయ్య,కానుగంటి గంగులు, మేకల రాజు 6. సహాయ కార్యదర్శి – ఆరుట్ల నవీన్ కుమార్ రెడ్డి


**సలహాదారులు :** 1. బండారి మల్లేష్, 2. విష్ణుదాస్ రాధా కిషన్ రావు,3. శ్రీ రామోజు శంకరా చారి,4. చాడా సురేందర్ రెడ్డి, 5. దిండిగల పురుషోత్తం,6. అంజయ్య

యూత్ ప్రెసిడెంట్ – లాకావత్ కిరణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్–N. ప్రసాద్ గౌడ్, జనరల్ సెక్రెటరీ – శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ – ధరవత్ రాజా, జాయింట్ సెక్రెటరీ – కానుగంటి అశోక్

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల ఆనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి,బండారి రవీందర్,ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జోగి రెడ్డి కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో రెండవ డివిజన్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నకి చెప్తే చేస్తాడంతే ...

**ఖమ్మం టౌన్ వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19:**
ఖమ్మం టౌన్ లోని 41వ డివిజన్ లోనీ సమస్యలున్నాయని తెలిసిన అనంతరం తనే స్వయముగా వెళ్లి డివిజన్ లోని ప్రతి ఒక్క గల్లి గల్లి తిరిగి స్థానికులను అడిగి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించిన మన యువనేత శ్రీ డాక్టర్ తుమ్మల యుగంధర్ అధికారులు వెంటనే



స్పందించి మధ్యాహ్నం కల్లా శుభ్రం చేశారు స్థానికులు చెప్పిన వెంటనే స్పందించినందుకు యుగంధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## భా.జ.పా.ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం గ్రామంలో 41వ బూతులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకై ప్రచారం నిర్వహించడం జరిగింది. కమలం





పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోపగోని అశోక్, శక్తి కేంద్రా ఇంచార్జ్ వీరమల్ల వీరేష్, బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, సింగు శంకర్ రెడ్డి, పోల్కంపల్లి శివ, రేపాక లింగస్వామి, ఐలాపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతి పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సీతా రంజిత్ రెడ్డి

**నవబుపేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్...**

**-అనంతరం ఎల్లకొండ గ్రామంలో గడపగడపకు ప్రచారం.సీతా రంజిత్ రెడ్డి.**

**నవబుపేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్...**

**నవాబుపేట్ ఏప్రిల్ 19 (వెలుతురు న్యూస్):**
నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో శుక్రవారం ఉదయం శ్రీ పార్వతీ పరమేశ్వరులకు సీతా రంజిత్ రెడ్డి అభిషేకం జరిపించి దైవాశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం ఎల్లకొండ గ్రామంలోని ప్రతి గడపకి పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవబుపేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకి అండగా ఉండే ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా మన గ్రామం బాగు చేసుకోవడానికి మనమంతా అభివృద్ధిలో జీవించడానికి ఎల్లప్పుడూ తోడుగా ఉండేదే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదముతో దైవాశీసులతో రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఒక నిదర్శనంగా ఉండే విధంగా మీ అందరి దీవెనలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య,నవాబుపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి, నవబుపేట్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,గ్రామ సాకలి మహేష్ కైసర్ షాకాలి కుమార్ ఐమద్ బి ఆనందం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి

# వెంకన్న గౌడ్ మృతి



### వెంకన్న గౌడ్‌కి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్

**ఖమ్మం రూరల్, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 19:**
ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం మల్లారపు వెంకన్న గౌడ్ చంద్రు తండా రెవిన్యూ పరిధిలో తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

వెంకన్న మృతికి సంతాపం ప్రకటిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ గారు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ

వెంకన్న కుటుంబానికి అండగా వెంటనే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ప్రకటించి వారి కుటుంబాన్ని

ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఇట్టి విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావుగౌడ్ గారి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని, దీనిపై రాష్ట్ర అధ్యక్షులు తక్షణమే స్పందించి..ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి తప్పక ఆదుకుంటామని పోన్ ద్వారా రాష్ట్ర అధ్యక్షులు తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ గారు అన్నారు.






## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

## జిల్లా అధ్యక్షులుగా అడ్వకేట్ జేరిపోతుల మహేందర్ ఎన్నిక....

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 19:**
జిల్లా కేంద్రంలోని కృషి భవన్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది, జిల్లా అధ్యక్షులుగా వ్యవహరించిన సాంబారి కొమురయ్య , కరీంనగర్ జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్మాణం కోసం చేసిన కృషిని తన నివేదికలో వివరించారు, తన పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ బొంకూరి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మేడి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాంపల్లి సతీష్, శ్రీ కాలువల రామచందర్, సమిష్టి నిర్ణయం తీసుకొని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా అడ్వకేట్ జేరిపోతుల మహేందర్ ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలలో గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాల నిర్మాణం కోసం కృషి చేస్తామని అందుకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, తమ నియమకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కుంబాల లత , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీ కిష్టయ్య, కొయ్యడ మురళి , తిమ్మాపూర్ సీనియర్ నాయకులు, ఎలుకపల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్, చొప్పదండి మండల అధ్యక్షులు శ్రీ కడారి గంగరాజు, కేశవపట్నం మండల అధ్యక్షులు శ్రీ గొట్టే అర్జున్, గంగాధర మండల అధ్యక్షులు శ్రీ తాళ్ల శ్రీనివాస్, చిగురుమామిడి మండలం బోయిని శ్రీనివాస్, మానకొండూరు మండలం చిలుముల రాజన్న, కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో గ్రామ శాఖ అధ్యక్షులు మండల శాఖ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలో వాటర్ క్యాంప్

# ప్రారంభించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 19:** శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని హైదర్గూడా లో వాటర్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో రహదారులందరికీ చల్లనిల్లు అందించడం ఒక మంచి కార్యక్రమాన్ని ఇలాంటివి డివిజన్లో ప్రతిచోట ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్,జాకి, జైస్వాల్, కొండయ్య, సాయి, జగదీష్, పురుషోత్తం, ప్రియరాజ్, సీతారాం రెడ్డి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు

# అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

### - జిల్లా వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా లు

**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలనీ జిల్లా వ్యయ





పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా లు అన్నారు.

శుక్రవారం వ్యయ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్‌లతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరములో టీం సభ్యులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతోఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలనీ ఇన్ కమ్ టాక్స్ , బ్యాంకు అధికారులను ఆదేశించారు. పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్, అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు.

ఎం సి ఎం సి కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణి పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. లావాదేవీల పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. అన్ని టీం లు జాగ్రత్తగా ఉండి పర్మిషన్స్ సరిగా ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు. ఎన్ ఓ సి గ్రీవెన్స్ టీం ద్వారా సీజ్ చేసిన డబ్బు, మద్యం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. సువిధ పోర్టల్ లో నమోదు పై రాజకీయ పార్టీల వారికీ అవగాహన కల్పించమని, ఎం సి సి నియమ నిబంధనలు పాటించేల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

జిల్లాలో చెక్ పోస్టుల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలు ముమ్మరం చేయడం తో పాటు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి పెట్టామని తెలిపారు.

అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవెన్స్ కమిటీ సెంటర్ మరియు ఎం సి ఎం సి మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎం సి సి నోడల్ అధికారి కృష్ణ రెడ్డి, ఎక్స్ పెండిచార్ మానిటరింగ్ నోడల్ అధికారి రాజేందర్ రెడ్డి, నోడల్ అధికారులు, ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు.




# ఎంసిఎంసి సెంటర్ తనిఖీ

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2004 బ్యాచ్ కు చెందిన సెంథిల్ కుమారన్ చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమార్ పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. కంట్రోల్ రూమును పరిశీలించారు.

# బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్...

### కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంఎల్ఏ ప్రకాశ్ గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీని వరసగా ఎంఎల్ఏలు, ఎంపిలు వీడుతున్నారు. తాజాగా బిఆర్ఎస్ పార్టీ చెందిన రాజేంద్రనగర్ ఎంఎల్ఏ ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరుతున్నారు. శుక్రవారం తన అనుచరులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డిని ప్రకాశ్ గౌడ్ కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతానని



సిఎంకు ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో అతి త్వరలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్‌కు చెందిన ఎంఎల్ఏలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు కాంగ్రెస్ చేరిన విషయం తెలిసిందే. అనేక మంది ఎంపిలు, బిఆర్ఎస్ ముఖ్య నేతలు బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే.

# ఆ నలుగురు కత్తులు పట్టుకుని తిరుగుతున్నారట..

### రేవంత్‌ను కాంగ్రెసోళ్లే బొంద పెడుతారట : బాజిరెడ్డి గోవర్ధన్


**నిజామాబాద్ ఏప్రిల్ 19 (వెలుతురు):** రాష్ట్రంలో హామీలను గాలికి వదిలేసి, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెసోళ్లే బొంద పెడుతారని ఆ పార్టీ నాయకుడే ఒకరు తనకు ఫోన్ చేసి చెప్పారని బాజిరెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో బాజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక పాత



ఫ్రెండ్ నాకు ఫోన్ చేసిండు. నిజామాబాద్‌లో నువ్వు(బాజిరెడ్డి) గెలుస్తున్నవ్ అని చెప్పాడు. పాత కాంగ్రెస్ నేతలంతా కలిసి రేవంత్ రెడ్డిని ఏదో ఒక రోజు బొంద పెడుతారని ఆయన నాతో చెప్పారు. హనుమంత రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. వీళ్లంతా కత్తులు పట్టుకుని తిరుగుతున్నారు.. రేవంత్‌ను ఎప్పుడు పొడిచేది తెల్వదు అని నా పాత ఫ్రెండ్ ఫోన్ చేసి చెప్పాడని బాజిరెడ్డి తెలిపారు. పేగులు మెడలో వేసుకోవడానికి.. నువ్వేమైనా మేకలు, కోళ్లు కోసేటోడివా..? బొంద పెట్టడానికి, బుల్లెట్లు దించడానికి నువ్వు ముఖ్యమంత్రివా..? రౌడీవా..? అని రేవంత్‌పై బాజిరెడ్డి నిప్పులు చెరిగారు. హామీలు నెరవేర్చకుండా ఏవేవో పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు. దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటున్నావు అని రేవంత్‌ను దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను పార్లమెంట్ ఎన్నికల తర్వాత కుక్కల కంటే హీనంగా చూస్తారు అని బాజిరెడ్డి పేర్కొన్నారు.

# ఈనెల 21 రవీంద్రభారతిలో విజయలక్ష్మి వెంకటేశ శతకం పద్య పుస్తక ఆవిష్కరణ

**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం, కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన విజయలక్ష్మి వెంకటేశ శతకం పద్య పుస్తక ఆవిష్కరణ మహోత్సవం ఈనెల 21 ఆదివారం రవీంద్రభారతిలోని మొదటి అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అలాగే ఆత్మీయ అతిథిగా కవి పండితులు సుదామ, ప్రత్యేక అతిథిగా కవి విమర్శకులు విహారి, గౌరవ అతిథులుగా సహృదయ సాహిత్య,సంస్కృతి సంస్థ అద్యక్షులు గిరిజ మనోహర్ బాబు, చిలుకూరు శివాలయం ప్రధాన పూజారి సురేష్ తదితరులు పాల్గొన్నారు. సిని పాటల పోటీలతో పాటు కవి సమ్మేళనం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు సుతారపు వెంకట్ నారాయణ తెలిపారు.









# మేడ్చల్ మల్కాజిగిరిలో రెండవ రోజు మూడు నామినేషన్లు

**మేడ్చల్ మల్కాజిగిరి (వెలుతురు):** మేడ్చల్ మల్కాజిగిరి - 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా రెండవ రోజు శుక్రవారం జిల్లాలో (5)మంది స్వతంత్ర అభ్యర్థులు ఆరు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా ఓరుగంటి వెంకటేశ్వర్లు, పెండ్యాల సాయి వరప్రసాద్ , రాజేష్ మిశ్రా శివ్, చలిక చంద్ర శేఖర్, ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, కుడుపూడి వి వి ఎస్ నారాయణ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.






## పార్లమెంట్ ఎన్నికలలో

# కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ

### బిఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవు :కిషన్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 19 (వెలుతురు):** తెలంగాణలో అన్ని పార్టీల కంటే బిజెపి ఎక్కువ సీట్లు గెలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ లోక్ సభ స్థానానికి బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నాలుగు సెట్ల నామినేషన్‌ను కిషన్ రెడ్డి దాఖలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డితో పాటు నిమినేషన్ సమర్పణలో ఎంపి లక్ష్మణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఎంపిగా




మరొక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చివరి శ్వాస వరకు బిజెపి జెండా కోసమే పని చేస్తానని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.లోక్ సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న నేపథ్యంలో నల్లకుంటలోని శంకర మఠ్ ఆలయంలోని శ్రీ శృంగేరి అమ్మవారు, శివుని సన్నిధిలో నామినేషన్ పత్రాలను కిషన్ రెడ్డి ఉంచారు.





## రంగారెడ్డి జిల్లాలో రెండవరోజు

# మూడు నామినేషన్లు



**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. BLF ఫ్రంట్ ఆధ్వర్యంలో MCPI(U) పార్టీ అభ్యర్థిగా వనం సుధాకర్, ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ అభ్యర్థిగా ముహమ్మద్ చాంద్ పాషా, భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ప్రతిపాదకులు మేకల భిక్షపతి నామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

### సస్పెండ్ అయిన 106 మంది ఉద్యోగులను

# తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు తెలంగాణ హైకోర్టు ఝలక్**



**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు తెలంగాణ హైకోర్టు ఝలక్ ఇచ్చింది. సస్పెండ్ అయిన 106 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సిద్దిపేట జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని 106 మంది ఐకేపీ ఉద్యోగులపై ఎన్నికల సంఘం విధించిన సస్పెన్షన్‌పై హైకోర్టు స్టే విధించింది. న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ.. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల మీద ఫిర్యాదు చేసిన రఘునందన్ రావు. బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న 40 మంది ఐకేపీ, 66 మంది ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులను 106 మంది ప్రభుత్వ ఉద్యోగుల సీసీ కెమెరా ఆధారంగా గుర్తించి సస్పెండ్ చేసిన సిద్దిపేట జిల్లా కలెక్టర్.

## ఘన్‌పూర్‌లో నువ్వా.. నేనా చూసుకుందాం

**- కడియంకు రాజయ్య సవాల్**

**వరంగల్ ఏప్రిల్ 19(వెలుతురు):** బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, ఇదే ఘన్‌పూర్‌లో నువ్వా.. నేనా చూసుకుందాం అని కడియంకు రాజయ్య సవాల్ విసిరారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ.. కడియం



శ్రీహరికి సిగ్గు, శరం, లజ్జ, ఆత్మాభిమానం, పౌరుషం, రోషం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రా ఉప ఎన్నికల్లో నువ్వా నేనా చూసుకుందాం అని సవాల్ విసిరారు. అంతిమ పోరాటం మన ఇద్దరి మధ్యనే అని స్పష్టం చేశారు. మన ఇద్దరి మధ్య పోరాటం కోసం ఒక్క తెలంగాణనే కాదు దేశం మొత్తం ఎదురుచూస్తోందని రాజయ్య తెలిపారు.

## తెలంగాణలో మండిపోతున్నా ఎండలు

**రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రెండు రోజుల్లో కూడా పగటి



ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

## కడప ఎంపీ వై.ఎస్. అవినాశ్ రెడ్డి తన నామినేషన్ దాఖలు

**అమరావతి ఏప్రిల్ 19(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నామినేషన్ల దాఖలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో కడప సిట్టింగ్ ఎంపీ వై.ఎస్. అవినాశ్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. కడప మేయర్ సురేశ్ బాబు, ఇతర వైసిపి నాయకులతో వెళ్లి ఆర్ వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కీశే. రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల కూడా కడప ఎంపీ స్థానానికి పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో పోటీ తీవ్రంగా ఉండబోతున్నదనిపిస్తోంది. అయితే అవినాశ్ రెడ్డి ఈసారి కూడా గెలుపొందితే హ్యాట్రిక్ కొట్టినట్టే.

### బిఆర్ఎస్‌లో ముగ్గురు, బజెపిలో

# ఇద్దరు మాత్రమే లీడర్లు

**కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి**


**హైదరాబాద్ ఏప్రిల్ 19(వెలుతురు):** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. కెసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర వస్తలేదన్నారు జగ్గారెడ్డి. కెసిఆర్ మాటలకు




ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు.

# తెలంగాణలో పరస్పర విమర్శలతో రాజకీయ ఎదురుదాడి

**హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు):** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కొత్తగా రాజకీయ పార్టీలు బలప్రదర్శనలతో ఎండాకాంలో వేడెక్కిస్తున్నాయి. ఎన్నికల కాలం కావడంతో ఓట్ల కోసం నేతలు ప్రజలను చేరుకుంటున్నారు. తమ పార్టీ విధానాలు చెబుతున్నారు. బిజెపి మోడీ ప్రధాని కావాలని కోరు కుంటోంది. కాంగ్రెస్ రాహుల్ ప్రధాని అవుతాడని అంటోంది. ఇరు పార్టీలు ఎవరికి వారు తమ పార్టీల ప్రత్యేకతను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరుల ప్రచారం, .కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రచారాలు కలసి రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. ఇంతకాలం బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగా కాంగ్రెస్ దూసుకుని వచ్చి అధికారం చేజిక్కించు కుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక మరింత వేడి రాజుకుంది. అనూహ్యంగా ఒక్కసారిగా దూసుకుని రావడంతో రాజకీయాలు మారుతున్నాయి. ఆయన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది అంచనా వేయాల్సి ఉంది. వీరి పోరుబాటులో రాజకీయ రణాలు తప్పప్రజల ఆకాంక్షలు మాత్రం తీరడంలేదు. ఇంతకాలం అధికార బిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోయింది. వారు ఎంతగా ప్రయత్నించినా కేంద్ర నిర్ణయాలతో ప్రజలు వ్యతిరేకతను చూపుతున్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప





దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం కావడంతో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. దీంతో కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపులు కూడా సద్దుమణి గాయి. గతంలోలాగా గోచీ గుంజే ప్రయత్నాలు ఆదిలోనే అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం కనిపిస్తూ ఉంది. యూత్‌లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్‌గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకాశంగా మారింది. అంతే గాకుండా కాంగ్రెస్‌ను వీడిని వారు సైతం వెనక్కి వచ్చేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్‌ను అనుసరించడం తప్ప చేసేదేమీ లేదు. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్ట పడతారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు ఇప్పుడు రేవంత్‌కు జై కొడుతున్నారు. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం కాంగ్రెస్ పక్షంలో ఉన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలన్నీ ఎదురుతిరిగాయి. అధికారం కోల్పోవడంతో ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో బిఆర్ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలవడం వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా కలసి వచ్చేవే. అయితే కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేప థ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం అవసరమని గుర్తించారు. తద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం.

# దేశంలో ఇప్పటికీ ఎస్సీలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (వెలుతురు):** దేశంలో ఇప్పటికీ ఎస్సీలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. షెడ్యూల్ కులం, షెడ్యూల్ ట్రయిబ్ అయినందుకు బిజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కొవింద్, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లను అగౌరపరిచిందన్నారు. రామ మందిర శిలాప్రతిష్ఠాపన ఉత్సవానికి ద్రౌపది ముర్మును ఆహ్వానించలేదు. కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి కూడా ఆమెను పిలువలేదు. కాగా కొత్త పార్లమెంటు భవన శంకు స్థాపనకు కూడా కొవింద్ ను అనుమతించలేదన్నారు. "ఒకవేళ నేను అయోధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వెళ్లి ఉంటే వారు సహించేవారా?" అని ప్రశ్నించారు. మోడీ తాము 400కు పైగా పార్లమెంటు సీట్లను సాధిస్తామని అనడం అంతా చెత్త. తాను మూడోసారి అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారు. కానీ అది సాధ్యం కాదు. ఎందుకంటే ప్రజలు మార్పును



కోరుకుంటున్నారని ఖర్గే స్పష్టం చేశారు. వారిని మరో గెలిపించే విషయంలో హెచ్చరికగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. వారు మరోసారి అధికారం చేజిక్కించుకుంటే రాజ్యాంగాన్నే మార్చేస్తారని అన్నారు. ఇప్పటికే వారీ విషయం గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రామ మందిరంలోకి ఎవరైనా వెళ్లాలనుకుంటే ఎప్పుడైనా వెళ్లవచ్చు.. మోడీ ఏమీ పూజారి కాదు. విగ్రహ ప్రతిష్ఠాపనలో మోడీ అగ్రత్వం ఎందుకు తీసుకున్నాడు? అదంతా రాజకీయ ఉద్దేశ్యంతో చేసిందే. ఆలయానికి సంబంధించినంత వరకు మూడింట ఇంకా ఒక వంతు పనులు పూర్తే కాలేదు.. అదంతా ఓ రాజకీయ కార్యక్రమమే కానీ ఆధ్యాత్మిక కార్యక్రమం కాదని ఖర్గే వివరించారు. మా కులం జనులను నేటికీ చాలా గుళ్లలోకి అనుమతించడం లేదు. కొన్ని గ్రామాల్లో నైతే త్రాగు నీరు, విద్య వంటి వాటికి దూరంగా ఉంచుతున్నారు. మా కులం పెళ్లి కొడుకును గుర్రాల మీద ఊరేగింపుగా వెళ్లడాన్ని కూడా అనుమతించడం లేదు. వారు అలాంటి వారిని కిందికి లాగేసి మరీ బాదుతున్నారు. ఇలాంటి స్థితిలో నేను మందిర విగ్రహ ప్రతిష్ఠాపనకు వెళ్లాలా? " అని ఖర్గే చెప్పుకొచ్చారు.

# భారత నౌకాదళ చీఫ్‌గా దినేష్ కుమార్ త్రిపాఠి

**న్యూఢిల్లీ,ఏప్రిల్19(వెలుతురు):** భారత నౌకాదళానికి కొత్త చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30న దినేష్ త్రిపాఠి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. అదే రోజు ప్రస్తుత నేవీ చీఫ్ ఆర్ హరి కుమార్ పదవీ విరమణ చేయనున్నారు. వైస్ అడ్మిరల్ త్రిపాఠి ప్రస్తుతం నావికాదళానికి డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో, త్రిపాఠి చాలా ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. దినేష్ త్రిపాఠి ప్రస్తుతం భారత నావికాదళానికి డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. 1964 మే 15న జన్మించి 1985 జూలై 1న నౌకాదళంలో చేరారు. అతను ఖడగ్వాస్లాలోని రేవా సైనిక్ స్కూల్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. దినేష్ త్రిపాఠి కమ్యూనికేషన్స్ ,ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నిపుణుడు. అధునాతన నావికా నౌకల్లో సిగ్నల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఢిల్లీలో ఆపరేషన్స్ ఆఫీసర్,



వెస్ట్రన్ ఫ్లీట్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నెట్‌వర్క్ సెంట్రిక్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ప్రాజెక్ట్స్. అతను ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్‌గా ఇండియన్ నేవల్ అకాడమీకి కమాండెంట్‌గా పనిచేశాడు. భారతదేశ సముద్ర రంగంలో పైరసీ పెనుముప్పుగా ఉన్న సమయంలో, చైనా కూడా తన కార్యకలాపాలను పెంచుకుంటున్న తరుణంలో దినేష్ త్రిపాఠి ఈ కొత్త బాధ్యతను స్వీకరించారు. మరోవైపు ఈ సవాల్‌లో నేవీకి నాయకత్వం వహించాల్సిన బాధ్యత భారత్‌కు చైనాతో పాక్ ఆర్మీ టైఅప్ కావడం ఆందోళన కలిగిస్తోంది. ఐఎన్ఎస్ వినీష్, ఐఎన్ఎస్ కర్చ్, ఐఎన్ఎస్ త్రిశూల్ వంటి యుద్ధనౌకల కమాండర్‌గా పనిచేసిన వైస్ అడ్మిరల్ దినేష్ ఆర్మీలో విశిష్ట సేవలందించినందుకుగానూ విశిష్ట సేవా పతకం, నేవీ మెడల్ అందుకున్నారు.

# సిఎం పదవి కోసం చిదంబరం కాళ్లు పట్టుకున్నాడు

**జగన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించేలా మాట ఇచ్చాడు**

**సత్యసాయిబాబా చనిపోతే.. సొమ్మంతా దోచుకున్న ఘనుడు**

**మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిపై పెద్దిరెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**చిత్తూరు,ఏప్రిల్19(వెలుతురు):** సిఎం పదవి కోసం చిదంబరం కాళ్లు పట్టుకున్నాడు. జగన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించేలా మాట ఇచ్చాడు. సత్యసాయిబాబా చనిపోతే.. సొమ్మంతా దోచుకున్న ఘనుడు అంటూ మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిపై పెద్దిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు సోనియా గాంధీ కాళ్లనే మొక్కలేదని.. అలాంటిది కిరణ్‌కుమార్ రెడ్డి కాళ్లు ఎలా పట్టుకుంటానని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. పదేండ్లు అజ్ఞాతంలో ఉండి.. ఇప్పుడు బయటకొచ్చి ఇష్టం వచ్చినట్టు వాగుతున్నాడని సీరియస్ అయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికిఉన్నన్ని రోజులు ఆయనతో సన్నిహితంగా ఉండి.. వైఎస్సార్ మరణం తర్వాత ఆయన కుటుంబానికి కిరణ్‌కుమార్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని మంత్రి పెద్దిరెడ్డి మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను 16 నెలలు జైలులో పెట్టింది కిరణ్‌కుమార్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌ను అరెస్టు చేస్తానని.. రాష్ట్ర విభజనకు సహకరిస్తానని చెప్పి చిదంబరం కాళ్లు పట్టుకుని.. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని విమర్శించారు. పుట్టపర్తి సాయిబాబా చనిపోతే పది రోజుల పాటు ఆయన పార్థివ దేహాన్ని అక్కడే ఉంచి.. అందర్నీ బతికి ఉన్నట్లు నమ్మించి.. అక్కడ ఉన్న సంపద అంతా దోచుకుంది నిజం కాదా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి పెద్దిరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రిగా పనిచేసి.. ఇప్పుడు బీజేపీ నుంచి పోటీ చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. సమైక్యాంధ్ర పార్టీ పెట్టి మెడలో చెప్పులు వేసుకుని తిరిగాడని.. ఇలాంటి ద్రోహికి ఎన్నికల్లో డిపాజిట్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన రాములు నాయక్

**హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు):** లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీని నేతల రాజీనామాలు వెంటాడుతున్నాయి. తాజాగా వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మాజీ సీఎం కేసీఆర్‌కు పంపించారు. కాగా ఆయన రేపు బీజేపీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నుంచే అలక.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా టికెట్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకే ఇస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్న రాములు నాయక్ కు ఎదురుదెబ్బ తగిలింది. తనకు కాకుండా బానోతు మదన్ లాల్ కు కేసీఆర్ టికెట్ కేటాయించారు. కాగా తనకు కాకుండా వేరే అతనికి టికెట్ కేటాయించడంపై అసంతృప్తిగా ఉన్న రాములు నాయక్ ఆరోజు నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. వైరాలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడానికి రాములు నాయక్ కూడా ఒక కారణం అని అక్కడ టాక్ కూడా నడిచింది. పార్టీ అసంతృప్తిగా ఉన్న రాములు తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేశారు.

కాషాయ సైన్యంలో సైనికుడు అయ్యేందుకు బీజేపీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తోంది. రాములునాయక్ పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా రిటైర్డ్ అయినా తరువాత కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చాడు.

ఆయన 2014లో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించాడు, కానీ ఆ ఎన్నికల్లో మహాకూటమి ఒప్పందంలో భాగంగా వైరా నియోజకవర్గాన్ని సీపీఐ కి కేటాయించడంతో నిరాశ చెందాడు. ఆయన తరువాత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. రాములునాయక్ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన మరోసారి పొత్తుల్లో భాగంగా సీపీఐ కే కేటాయించడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి బానోతు మదన్ లాల్ పై 2,013 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టాడు. లావుద్య రాములు నాయక్ 15 డిసెంబర్ 2018లో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.

# అబద్దాలతో పోటీపడుతున్న కాంగ్రెస్

**రైతురుణమాఫీపై భట్టి వ్యాఖ్యలపై హరీష్ రావు ఖండన**

**హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు):** కాంగ్రెస్ పాలనలో అబద్దాల పోటీ కొనసాగు తోందని బిఆర్ఎస్ అగ్రనేత, సిద్ధిపేట ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సిఎం, డిప్యూటీ సిఎం పోటీపడి అబద్దాలు మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, నూరు అబద్దాలతో సమానమని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. అబద్దాల్లో సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పోటీ పడుతున్నా రన్నారు. నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి హామీ ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో ప్రకటించి అభాసుపాలైన భట్టి.. తాజాగా రుణమాఫీపై కూడా నాలుక మడత పెట్టారని పేర్కొన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క చెప్పడం 70 లక్షల మంది రైతులను ఘోరంగా వంచించడమే అని మండిపడ్డారు. డిసెంబర్ 9నే 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో చెప్పడమే గాక, ముఖ్యమంత్రిగా మొదటి సంతకం రుణమాఫీపైనే అని చెప్పిన విషయం భట్టికి తెలియనట్టు నటించడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అని విమర్శించారు. ఎన్నికల ముందు హామీల వర్షం గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అయిపోయాక మొండి చేయి చూపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. నిన్న నిరుద్యోగ భృతిపై ఎగవేత ? నేడు రైతు రుణ మాఫీపై దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతల మోసాలకు ఇవిగో సాక్ష్యాలు అంటూ హరీశ్‌రావు ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు.

## కారు ఢీకొని కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు):** బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఓ కానిస్టుబుల్ మృతి చెందాడు. భార్య, పిల్లలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సూరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ధనుంజయ భార్య, పిల్లలతో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. పోచారంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో ధనుంజయ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య, పిల్లలు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను దవాఖానకు తలరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## షర్మిలకు ఎన్నికల సంఘం నోటీసులు

**అమరావతి,ఏప్రిల్19(వెలుతురు):** ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రసంగిస్తూ వివేకా హత్య కేసు విషయంలో షర్మిల పదేపదే జగన్, అవినాష్ లపై ప్రత్యక్షంగా విమర్శలు చేస్తున్న క్రమంలో వైసీపీ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు షర్మిలకు ఈసీ ఇప్పటికే నోటీసులు పంపగా, తాజాగా ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు మరోసారి షర్మిలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో షర్మిల వివేకా హత్య కేసును ప్రస్తావించారని, వైసీపీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని, కోడ్ ఉల్లంఘించినందున షర్మిలపై తగిన చర్యలు తీసుకోవాలని అవినాష్ రెడ్డి, మల్లాది విష్ణులు చేసిన ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేసింది ఈసీ.కోడ్ ఉల్లంఘున పట్ల 48గంటల్లో వివరణ ఇవ్వాలని, లేకుంటే తగిన చర్యలు తప్పవని తెలిపింది ఈసీ.

## భువనగిరి బాలుడి మృతిపై కేంద్రం సీరియస్

### నివేదిక ఇవ్వాలని ఎస్సీ కమిషన్ ఆదేశం

**యాదాద్రిభువనగిరి,ఏప్రిల్19(వెలుతురు):** భువనగిరి ఫుడ్ పాయిజన్ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ బృందాన్ని ఆదేశించింది. ఏప్రిల్ 22న భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకులానికి బృందం సభ్యులు వెళ్లనున్నారు. ఫుడ్ పాయిజన్ పై కేంద్రానికి ౨౦ఆ౬ఆ బృందం నివేదిక ఇవ్వనుంది. ఈ నెల 12 న భువనగిరి సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలో 9 మంది స్టూడెంట్లు అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్‌లో ఉంటున్న స్టూడెంట్లు రాత్రి భోజనంలో మజ్జిగతో పాటు కిచిడీ తిన్నారు. ఫుడ్ పాయిజన్ కావడంతో 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ట్రీట్ మెంట్ తీసుకుంటూ ఏప్రిల్ 16న ప్రశాంత్ అనే 6వ తరగతి విద్యార్థి మృతిచెందాడు. ప్రస్తుతం మిగిలిన విద్యార్థులకు చికిత్స కొనసాగుతోంది. ఆరో తరగతి చదువుతున్న మరో విద్యార్థి కృష్ణ పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ బృందం కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది.

## పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన కెసిఆర్

### తెలంగాణను గాడిన పెడుతున్న రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**భువనగిరి,ఏప్రిల్19(వెలుతురు):** కేసీఆర్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు పదేండ్లు మోసపోయారని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పుల పాలైన తెలంగాణను గాడిన పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కు కరెక్ట్?మొగుడు రేవంత్ రెడ్డేనని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 15 ఎంపీ సీట్లు గెలిచి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
మునుగోడు ప్రజలు ఉపఎన్నికల్లో కేసీఆర్‌ను మూడు నెలలు నిద్రపోనిలేదని, ఇప్పుడు కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ అంటున్నారని, ఆయన బాత్రూంలో పడినంత ఈజీగా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోదని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యం..

### సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అమరావతి,ఏప్రిల్19(వెలుతురు):**



ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యం కావాలంటూ పిలుపునిచ్చారు సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీపీఐ, కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థిగా ఈ రోజు కోటేశ్వరరావు నామేషన్ దాఖలు చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్టంలో.. దేశంలో అతి కీలక మైన ఎన్నికలు జరుగుతున్నాయి.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి డబ్బు సంచులు పట్టుకొని కొంతమంది వ్యాపారస్తులు వచ్చారని ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు.. ఇక, బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థి సుజనా చౌదరి కొండలు ఎక్కలేదంటూ సెటైర్లు వేసిన ఆయన.. ఈ ప్రాంత ప్రజలతో పరిచయాలు లేని వ్యక్తి సుజనా చౌదరి.. ఈ ఎన్నికల్లో సామాన్యుడైన కోటేశ్వరరావుని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. గతంలో కార్పొరేటర్ గా చేసినా అనుభవం కలిగిన వ్యక్తి కోటేశ్వరరావు.. అసెంబ్లీకి పంపిస్తే.. ఈ నియోజకవర్గానికి మంచి జరుగుతుందన్నారు. ఇక, దేశంలో ఉన్న ధనవంతులందరూ అసెంబ్లీలోనే ఉన్నారని.. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఓడించడమే మన లక్ష్యంగా ఉండాలని.. అందుకు ఇండియా కూటమిలోని ప్రతీ ఒక్కరు తమ శక్తి మేర పనిచేయాలని పిలుపునిచ్చారు సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ. కాగా, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పొత్తుల్లో భాగంగా పనిచేస్తున్న సీపీఎం, సీపీఐ.. ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తోన్న విషయం విదితమే.

## ఐదేళ్లలో నగరిలో 2వేల కోట్ల అభివృద్ధి చేశా

### నగరిలో ఆర్కె రోజా నామినేషన్

**చిత్తూరు,ఏప్రిల్19(వెలుతురు):**

నగరిలో వైసీపీ అభ్యర్థి ఆర్కే రోజా నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు నగరిలోని పుదుపేట వినాయక స్వామి ఆలయంలో ఆర్కే రోజా, సెల్వమణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి నగరి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శనగా వచ్చారు. నగరి క్లాక్ టవర్ వద్ద మంత్రి రోజాకు వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. తన కష్టాన్ని గుర్తించిన జగనన్న తనను చెల్లెలుగా భావించి అండగా నిలిచారని మంత్రి రోజా అన్నారు. తన సేవలకు గుర్తుగా మంత్రి పదవి ఇచ్చారన్నారు. మూడోసారి తనకు టికెట్ రాదని కొందరు ప్రచారం చేశారని.. అయితే జగన్ అండతో తాను నేడు నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. తనకు నగరి ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. గత ఐదేళ్లలో సుమారు రూ.2 వేల కోట్ల పైగా సంక్షేమ, అభివృద్ధి పనులను నగరి నియోజకవర్గంలో చేపట్టినట్లు వివరించారు. ఈసారి తప్పకుండా హ్యాట్రిక్ విజయం సాధించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తానని ధీమా వ్యక్తంచేశారు. 10 వేల మెజారిటీతో గెలుస్తానని.. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు అండగా ఉంటానన్నారు. నగరిలో వెన్నుపోటు రాజకీయాలు చేసే నాయకులకు మే 13 ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. సిఎం జగన్ సహకారంతో నగరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

రోజాకు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్న బైరెడ్డి సిద్దార్థ రెడ్డి.. వైసీపీలో రోజా ప్రముఖ లీడర్ అన్నారు. కష్ట కాలంలో వైసీపీలోని కొందరు అమ్ముడు పోయారని, అయితే కష్టంకాలంలో కూడా రోజా పార్టీకి, జగన్‌కు అండగా నిలిచారన్నారు. నగరిలో ఆర్కే రోజా భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అన్నారు.

# సిఎం రేవంత్ గ్యారెంటీలకే గ్యారెంటీ

### పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే

### మోడీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారు

### మానుకోట సభలో మంత్రి సీతక్క వెల్లడి

**మహబూబాబాద్,ఏప్రిల్19(వెలుతురు):**

సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని మంత్రి సీతక్క తెలిపారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని అన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. గాడ్సే-గాంధీ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని



మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు. 100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని కేసీఆర్‌ని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నిగ్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దమ్ముంటే గతంలో మీరు గెలిచిన నాలుగు సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.

# జే..గన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే

### ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమే

### కేంద్రం అండతో ఎపిని అభివృద్ధి చేద్దాం

### రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన జగన్

### అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు జగన్

### కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు విమర్శలు

**కర్నూలు,ఏప్రిల్19(వెలుతురు):**

ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదెపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఎపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్న జగన్..రూ.13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. తెచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే.. స్థానిక సంస్థలకు ప్రాధాన్యమిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా? విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత? దాదుచుకున్నది ఎంత? రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్. ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉందా? రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నామని అన్నారు. బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు అన్నారు. జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను' అని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను,



ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలి

### ఎంపిలుగా బండి, వినోద్‌లు చేసిందేమీ లేదు

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

**కరీంనగర్,ఏప్రిల్ 19(వెలుతురు):**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా?, ఏదైనా గ్రామంలో తిరిగాడా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి వాళ్ళ పార్టీ నేతలకు కూడా చెయ్ కలుపరని వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని శుభం గార్డెన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయని, వచ్చే ఆగష్టు 15లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు.

వచ్చే వానాకాలం పంటకి 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. తాను ఎంపీగా అయిదు సంవత్సరాలు ఏం చేశానో, బండి సంజయ్, వినోద్ కుమార్ ఎంపీలుగా ఏం చేశారో చర్చిద్దాం అని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎంపీ



అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 304 బూతులలో పార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే..

### జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వం

### ఎటు చూసినా మద్యం, మట్టి , ఇసుక మాఫియా

### ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి,ఏప్రిల్19(వెలుతురు):**

వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. రాష్ట్ర మంతా వైసీపీ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు. ఎటు చూసినా మద్యం మాఫియా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతున్నాయని ధ్వజమెత్తారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. ఐదేళ్లలో ప్రాజెక్టుకు సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మండిపడ్డారు. 2008లో వైఎస్ఆర్ శిలాఫలకం వేస్తే.. అదే ప్రాజెక్టుకు జగన్ మరో శిలాఫలకం వేశారు తప్పా.. ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు.

అందుకే జగన్ ప్రభుత్వం శిలా ఫలకాల ప్రభుత్వమని అన్నారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి చేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు అందేదని తెలిపారు. రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కడతామని చెప్పి జగన్ మాట తప్పారని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి పేరు చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతును వైఎస్ఆర్ రాజును చేస్తే.. వైసీపీ



హయాంలో రైతులు అప్పుల పాలయ్యారని మండిపడ్డారు. మూరు?లకు ఓటు వేయొద్దన్న ఆమె వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టేనన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు షర్మిల. వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆలూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై తీవ్ర విమర్శలు చేశారు.జయరాంకు అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.







# అక్కడ పెళ్లి చేసేద్దాం... కలిసివెళ్లి

**ప్రియాంకా చోప్రా – నిక్‌జోన్స్, దీపికా పదుకొనే – రణ్‌వీర్‌సింగ్, ఇషా అంబానీ – ఆకాశ్.... ఇలా ప్రముఖులందరూ డెస్టినేషన్ వెడ్డింగ్ బాట పట్టారు. ఖర్చు పెట్టే సామర్థ్యం ఉన్నవాళ్లందరూ గోవా, జోధ్‌పూర్, ఉదయపూర్, ఇటలీలోని లేక్ కోమో లాంటి రకరకాల చోట్లకు క్యూ కడుతున్నారు. కొత్తగా ఆలోచిస్తే, మీ డెస్టినేషన్ వెడ్డినేషన్‌ను మరింత విభిన్నంగా ప్లాన్ చేసుకోవచ్చు. అలాంటి హార్ట్‌బీట్ పెంచే ఆఫ్‌బీట్ వెడ్డింగ్ డెస్టినేషన్స్‌లో కొన్నిటి గురించి....**

## ఆ ద్రాక్షతోటల్లో...

ఆ ఇద్దరూ కాబోయే దంపతులు. చుట్టూ ఎంతో మంది అతిథులు. సరిగ్గా సూర్యాస్తమయం అవుతోంది. ఆ అరుణ కిరణాలు వారి మీద పడుతున్నాయి. ఈ క్షణం కోసమే వారందరూ ఎదురుచూస్తున్నారు. అప్పుడే ఒకటయ్యారు. అప్పటి నుంచి ఫోటోలు క్లిక్‌మంటూనే ఉన్నాయి. జీవితంలోని ఈ అపురూప ఘట్టానికి ఇంతకుమించిన అందాల వేదిక ఎక్కడ ఉంటుంది? చాలా మంది ఇటలీలోని వైన్‌యార్డులను ఎంచుకుంటారు. అయితే ఎక్కడో విదేశాల దాకా వెళ్లక్కర్లేదు. మహారాష్ట్రలోని నాసిక్‌లోని వైన్‌యార్డ్స్ ఇప్పుడు ఆఫ్‌బీట్ డెస్టినేషన్‌గా ఖ్యాతి చెందాయి. సకల వసతి సౌకర్యాలు ఉంటాయి. వినోదానికి ఏ మాత్రం ఢోకా ఉండదు.

ఎలా వెళ్లాలి: ముంబయి నుంచి 171 కి.మీ. అక్కడ నుంచి అయిదు గంటల ప్రయాణం.

ఖర్చెంత: 500 నుంచి 2000 మంది ఒకేసారి పాల్గొనే అవకాశం ఉంటుంది. మొత్తం రూ. 1,50,000 వసూలు చేస్తారు.

## ట్రైబల్ వెడ్డింగ్!

ఈశాన్య రాష్ట్రాల అందాలకు ఫిదా కాని వారు ఎవరు ఉంటారు చెప్పండి! కాస్త సమయం చిక్కితే ఈ ప్రాంతాలకు వెళ్లాలనుకునేవాళ్లు చాలామంది ఉంటారు. కేవలం పర్యాటకానికే కాదు డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కూడా మేఘాలయ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడే చాలా రిసార్టులు ఈ సౌకర్యం కల్పిస్తున్నాయి. అంతేకాదు ఇక్కడ ట్రైబల్ వెడ్డింగ్ కూడా చేసుకోవచ్చు. ఈ రాష్ట్రంలో కాశీ తెగ వారు అత్యధికంగా ఉంటారు. అక్కడ ఉన్న జైనిటా పర్వతాల మధ్య ఉన్న ఓ చిన్న పల్లెలో ఈ వివాహం చేసుకోవచ్చు. చాలా సింపుల్‌గా ఉంటుంది. వధూవరులిద్దరూ కాశీ తెగవారి దుస్తులు ధరిస్తారు. ఉంగరాలు మార్చుకుంటారు.

ఎలా వెళ్లాలి: మేఘాలయ రాజధాని షిల్లాంగ్ నుంచి డాకి పట్టణం 81 కి.మీ దూరంలో ఉంది.

## సింపుల్..'టు స్టేట్స్' టెంపుల్

అమ్మాయి.... దక్షిణాది రాష్ట్రం తమిళనాడులో పుట్టింది. ఇక అబ్బాయి.... స్వస్థలం పంజాబ్. వీరిద్దరూ కలిసింది ఐఐఎమ్ అహ్మదాబాద్‌లో. ఇద్దరూ ప్రేమలో పడ్డారు. వేర్వేరు నేపథ్యాలు. విభిన్న సంస్కృతులు. నానా తంటాలు పడి పెద్దలను ఒప్పించుకున్నారు. ఇక చివరికి మహాబలిపురం సాగరతీరంలో ఉన్న ప్రఖ్యాత ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. ఇది చాలా క్రితం వచ్చిన 'టూ స్టేట్స్' అనే సినిమా కథ. ఈ పెళ్లి సన్నివేశం చాలా ఫేమస్ అయింది. అంతే కాదు ఆ తర్వాత ఆ మహాబలిపురం గుడిలో డెస్టినేషన్ వెడ్డింగ్‌కు డిమాండ్ పెరిగింది. వధూవరులు అక్కడికి దగ్గర్లో ఉన్న రిసార్టులు బుక్ చేసుకొని, ఈ ఆలయంలో వివాహం చేసుకుంటున్నారు.


**ఎలా వెళ్లాలి:** చెన్నై నుంచి 56 కి.మీ దూరంలో ఉంది.

## హిమాలయాల సాక్షిగా.....

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ పట్టణం ఇప్పుడిప్పుడే పెళ్లి వేడుకలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఎప్పటినుంచో హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా నూతన వధూవరులకు ఇష్టమైన ప్రదేశం ఇది. హిమాలయ పర్వతాల సోయగాలను వీక్షిస్తూ, ఆ ప్రకృతి ఒడిలో కొత్త జీవితానికి స్వాగతం పలకాలనుకునేవారికి ఇది సరైన ఛాయిస్. పెళ్లి వేడుకల కోసం ఇక్కడ చాలా రిసార్టులు అందుబాటులో ఉన్నాయి.

**ఎలా వెళ్లాలి:** కోలకతా నుంచి రోడ్డు, విమానమార్గాల్లో వెళ్లవచ్చు. గౌహతిలోని లోకనాథ్‌ప్రియ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 480 కి.మీ దూరంలో ఉంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెల వరకు ఈ ప్రాంతం పర్యాటకానికి అనువుగా ఉంటుంది.

# ఇసుక కొండల్లో... భయం భయంగా!



దుబాయ్ ఆకాశహర్మ్యాలకే కాదు... ఎడారి యాత్రలకు కూడా ప్రసిద్ధమైనదే. 'ఆకాశాన్ని ముద్దాడాలని తహతహలాడుతున్నాయా!' అన్నట్టు ఉన్నాయి దుబాయ్‌లోని భవన సముదాయాలు. చక్కని పరిశుభ్రమైన నగరం దుబాయ్. విశాలమైన రోడ్లు, ఫ్లై ఓవర్‌లతో అలజడి లేని అరేబియన్ సముద్రతీరాన వెలసిన స్వర్గధామం కొత్త దుబాయ్ నగరం. 'వ్వావ్ దుబాయ్' అనిపించింది తొలిచూపులోనే! హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ప్రయాణం నాలుగు గంటల లోపే!

### మామూలు కార్లకు నో ఛాన్స్!

దుబాయ్ నగరానికి సుమారు 40 కి.మీ. దూరంలో గొప్ప ఎడారి ఉంది. ఎడారి అంటే అంతా పెద్ద ఇసుక కొండలు. మన ప్రాంతంలో చాలాచోట్ల రాతి కొండలు కనిపిస్తాయి. కానీ ఇసుక కొండలు దుబాయ్‌కి ప్రత్యేకం. ఈ ఎడారిలో మన మామూలు నాలుగు చక్రాల కార్లు నడవవు. ఎనిమిది చక్రాలుగల లాండ్ క్రూయిజ్ వంటి భారీ వాహనాలను ఈ సఫారీ యాత్రకు ఉపయోగిస్తారు.


మా అందరి కోసం ఓ ఎనిమిది లాండ్ క్రూయిజ్‌లు ఏర్పాటు చేశారు. తొలిసారిగా ఎడారిలో ప్రయాణమేమో, ఎంతో మధురానుభూతి కలిగిస్తుందనుకున్నాం. తీరా ప్రయాణం మొదలయ్యాక తెలిసింది ఆ పర్యటన ఎంత భయానకమో! ప్రయాణమంతా ఇసుక కొండలు, ఆ పక్కనే వున్న లోయల్లో సుమారు ముప్ఫై నిమిషాలకు పైగా సాగింది. అక్కడ డ్రైవర్లు చాకచక్యంగా నడపగల సమర్థులే. అయినప్పటికీ ఈ ప్రయాణం సాహసోపేతమైనదనే చెప్పాలి. ఈ యాత్రలో ప్రమాదాలు సర్వసాధారణం అని డ్రైవర్ చెప్పాడు. రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ఏ మాత్రం సురక్షితం కాదన్నాడు. అపురూపమైన ఆ ఎడారిలో ప్రాణాలు అరచేతిలో ఉంచుకొని, భయం భయంగా ఆ టూర్‌ని ఆస్వాదించాం. డిజర్ట్ సఫారీ యువతకు కూడా అంత క్షేమం కాదు. ఆ ప్రాణాంతకమైన యాత్రను ఇప్పుడు తలుచుకుంటే వెన్నులోంచీ చలి పుట్టుకొస్తోంది. దుబాయ్ వెళ్ళి వచ్చిన వారిని 'అక్కడ సఫారీకి వెళ్ళారా?' అని అడుగుతూ ఉంటారు. సాహస ప్రవృత్తి, ఆరోగ్యం, గుండె ధైర్యం ఉన్నవాళ్ళే ఈ యాత్రకు సిద్ధపడడం మంచిదన్నది నా వ్యక్తిగత అనుభవం ద్వారా వచ్చిన అభిప్రాయం!

# అద్భుతాల గుహ..

**అదొక సున్నపురాతి గుహ. ఆ గుహలోకి అడుగుపెడితే ఆశ్చర్యం కలిగించే అద్భుత నిర్మాణాలు, పిల్లి, సింహం, ఇతర జీవులు విగ్రహాల్లా దర్శనమిస్తూ, కనువిందు చేస్తాయి. అలాగనీ వాటిని ఏ చిత్రకారులు చెక్కలేదు. అవి ప్రకృతి చెక్కిన ఆకృతులు. ఈ గుహ పేరు 'ఆల్ హూటా'. ఇరవై లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ గుహ ఒమన్‌లోనే ప్రసిద్ధి గాంచిన పర్యాటక స్థలం.**

### ఎలా ఏర్పడిందంటే!

వర్షం కురిసినప్పుడు గాలిలోని కార్బన్‌డయాక్సైడ్ కరిగి, కార్బోనిక్ ఆమ్లం ఉత్పత్తి అవుతుంది. కార్బోనిక్ ఆమ్లం ఉన్న నీళ్లు పారడంతో గుహలోని సున్నపురాయి కరిగి విభిన్నమైన ఆకారాలు సహజ సిద్ధంగా ఏర్పడ్డాయి. ఒమన్‌లో ఇలాంటి గుహలు చాలా ఉన్నాయి. అయితే ఏ గుహలో లేని ఆకృతులు అల్ హూటా గుహ సొంతం. కార్బోనిక్ ఆమ్లం వల్ల 100 ఏళ్లలో 100 మిల్లీమీటర్ల సున్నపు రాయి కరిగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలో ఇక్కడ రాళ్ల దొంతరలు, పరదాల వంటివి ఏర్పడటానికి ఇరవై లక్షల సంవత్సరాలు పట్టింది.



### ఇవీ ఆకర్షణలు:

గుహ లోపల భూమి నుంచి పొడుచుకు వచ్చినట్లుగా ఉండే పెద్ద సింహం, పిల్లి, ఇతర జంతువుల ఆకారాలు, గుహ పై భాగం నుంచి వేలాడుతూ ఉండే రకరకాల వింత రూపాలు, రంగు రంగుల్లో మెరిసిపోయే రాళ్ల వరసలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటాయి. ఈ గుహలో 800 మీటర్ల పొడవైన సరస్సు ఉంది. అరుదైన 'గ్యారెబ్యారెఇమియాయి' (బ్లైండ్ ఫిష్)అనే చూపు పూర్తిగా లేని చేపలను ఈ సరస్సులో చూడొచ్చు. గబ్బిలాలు, ఇతర కీటకాలు, మొలస్కాలు, నత్తలు, నీటి పురుగులు కూడా ఉంటాయి.

### ఎలా వెళ్లాలి:

ఒమన్‌లోనే ఎత్తైన జబల్ షామ్స్ పర్వత పరిసర ప్రాంతాల్లో ఉంది అల్ హూట గుహ. ఒమన్‌లో నిజ్వా, బహ్లా పట్టణాలకు మధ్యన 34 కి.మీ. దూరంలో ఈ గుహ ఉంది. మస్కట్ నుంచి రెండు గంటలు ప్రయాణిస్తే 'ఆల్ హూటా' గుహ ఉన్న ప్రాంతానికి చేరుకోవచ్చు. అన్నట్టు అరేబియా ద్వీపకల్పంలో పర్యాటకులను అనుమతిస్తున్న, మొదటి, ఏకైక గుహ కూడా ఇదే!

### ముందస్తు బుకింగ్:

సందర్శకులను విద్యుత్ రైల్లో గుహ ప్రవేశ ద్వారం వద్దకు తీసుకెళ్తారు.ఒక గంటలో గుహను చూసి రావడానికి అనుమతిస్తారు. పర్యావరణ శాఖ ఆదేశాల మేరకు రోజుకు 750 మంది పర్యాటకులకు మాత్రమే అవకాశం ఉంటుంది. ముందస్తు టికెట్ బుకింగ్ సౌకర్యం కూడా ఉంది.

### అనుమతించే వేళలు:

మంగళవారం నుంచి ఆదివారం వరకు పర్యాటకులను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల మధ్య గుహలోకి అనుమతిస్తారు. నాలుగున్నర కిలోమీటర్ల పొడవున్న ఈ గుహలో 500 మీటర్ల దూరం వరకు వెళ్లడానికి వీలుంటుంది. గుహ సమీపంలో అక్కడి భూగర్భశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఒమన్ చరిత్ర, ఆల్ హూటా గుహతో పాటు, ఒమన్‌లోని ఇతర గుహల విశేషాలనూ తెలుసుకోవచ్చు.

గుహ పై భాగం నుంచి వేలాడుతూ ఉండే రకరకాల వింత రూపాలు, రంగు రంగుల్లో మెరిసిపోయే రాళ్ల వరసలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటాయి. అరుదైన 'గ్యారెబ్యారెఇమియాయి' అనే చూపు పూర్తిగా ఉండని చేపలను ఈ గుహలోని సరస్సులో చూడొచ్చు.







## స్వర్ణ నారసింహుని

# తొలి బ్రహ్మోత్సవం

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మితమై, కిందటి ఏడాది హైదరాబాద్‌లో ప్రారంభమైన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వర్ణ దేవాలయం వార్షికోత్సవాలు శుక్రవారం మొదలయ్యాయి. స్వర్ణ దేవాలయంలోని స్వామి వారికి అయిదురోజుల వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మూడు రోజుల చతుర్దశ మహోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ



ఉత్సవాల్లో భాగంగా హోమాలు, పల్లకి సేవలు, కల్యాణోత్సవం, నామ సంకీర్తన, భాగవతోపదేశం ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలనూ, ఆధ్యాత్మిక ప్రవచనాలనూ కూడా ఏర్పాటు చేశారు.

మే 17 నుంచి 19 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి చతుర్దశ మహోత్సవాలు

**ఎక్కడ?:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో

**ఇదీ విశిష్టత:** రాతిపై నిలిచిన ఆకృతిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా ఇక్కడ వెలిశాడని పెద్దలు చెబుతారు. ఆలయంలో స్వామి వారి మూల విరాట్టు సుమారు 1300 ఏళ్ళ కిందటిదని భావిస్తున్నారు. కాగా, 400 ఏళ్ళ నుంచీ ఇక్కడ స్వామి భక్తులతో పూజలందుకుంటున్నారు. పంతొమ్మిదివందల తొంభై మూడు నుంచి దేవాదాయ శాఖ పరిధిలో, రెండువేల రెండు నుంచి యాదగిరిగుట్ట ఆలయ యాజమాన్యంలో ఉన్న ఈ ఆలయ పరిరక్షణ బాధ్యతలను హరేకృష్ణ మూవ్‌మెంట్ స్వీకరించింది. పురాతన ఆలయాన్ని రూ. పదిహేను కోట్ల రూపాయలతో పునరుద్ధరించి, స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దింది.

## భక్తితో సమర్పించేదే

# భగవంతుడికి భోజనం

**పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి**
**తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః**

"పత్రం కానీ, పుష్పం కానీ, ఫలమునుగానీ, జలమునుగానీ.. ఎవరైతే నాకు భక్తితో సమర్పిస్తారో వాటిని నేను ఆరగిస్తాను" అన్నాడు భగవంతుడు. భగవంతునికి మనం భక్తితో ఇచ్చేదే భోజనం. నిజానికి పత్రమైనా, పుష్పమైనా, ఫలమైనా, జలమైనా.. అన్నీ ఆయన ప్రకృతిద్వారా మనకి ప్రసాదించినవే కదా! ఆయన వస్తువులను ఆయనకే భోజ్య పదార్థ రూపంలో మనం ఇవ్వడమేమిటి? ఆయన స్వీకరించడం ఏమిటి? మనల్ని కృతార్థులను చేయడమేంటి? అంటే.. అది ఒక దివ్యమైన అనుభూతి అంతే. పైన పేర్కొనబడిన ఆకులు, పువ్వులు, పండ్లు, నీరు సర్వసామాన్యంగా సంవత్సరం పొడవునా లభించేవే. ఆయన ఇచ్చినవాటిని ఆయనకే సమర్పించడం అంటే మన కర్మ ఫలాన్ని త్యాగం చేయడమే.

భగవంతుడికి మనం సమర్పించేవాటిలో పత్రం (ఆకు) మనసుకు ప్రతీక. ఆకులాగే మనసు అల్లల్లాడుతూ ఉంటుంది. అటువంటి చపలమైన మనసుని స్థిరుడైన దేవునికి అర్పించడమే పత్రసమర్పణలో అంతరార్థం. భార రహితమైన ఆకుతో.. అతిసూక్ష్మంగా కనపడే తులసిదళంతో.. రుక్మిణి సాక్షాత్తు శ్రీకృష్ణ రూపంలోని భగవంతుడిని తూచలేదా. 'భక్తి భావ భారము' అనంతమని విశదపడలేదా. నీ 'ఆర్తియే' భగవంతుడి ఆకలిని తీర్చగలదు. ప్రేమ తత్వరూప భక్తుడికి 'ఇవ్వడమే' తెలుస్తుంది. ఏ విధమైన ఫలితాన్నీ ఆశించకుండా (ఫలాపేక్ష రహితం) ఉండడమే భగవత్ తత్వం. సమర్పించడంలో భక్తి శాతము అధికమై ఉండాలి. భక్తుని 'ముద్ర' అతని సౌశీల్యతయే కదా. 'అలా సమర్పించబడిన దానిని నేను ప్రేమతో స్వీకరించి ఆరగిస్తాను' అన్నాడు గీతాచార్యుడు. ధనమున్న వ్యక్తి ఆర్భాటంగా చేసిన భోజన పదార్థాలని భగవంతుడు స్వీకరించడు.



అట్టహాసంగా ఆహ్వానించిన దుర్యోధనుని ఆహ్వానాన్ని శ్రీకృష్ణుడు మన్నించక సామాన్యుడైన విదురుని ఇంటికి వెళ్లి అతడు భక్తి ఆవేశంలో తబ్బిబ్బై పరధ్యానంగా ఇచ్చిన అరటి తొక్కలను ఆప్యాయంగా ఆనందంగా తృప్తిగా స్వీకరించలేదా? సుధాముని వద్ద అటుకులను లాక్కొని మరీ స్వీకరించలేదా? ద్రౌపది సమర్పించిన ఆకుకి అంటిన అన్నం మెతుకును ఆస్వాదించి అక్షయ పాత్రను ఇవ్వలేదా? శబరి తన్మయత్వంతో ఇచ్చిన ఎంగిలి ఫలములను తృప్తిగా స్వీకరించలేదా? 'ఇదే నా యావదాస్తి' అంటూ రంతిదేవుడు సమర్పించిన గుక్కెడు జలాన్ని స్వీకరించలేదా? భక్తి భావంతో భగవంతుడిని కట్టివేయగలంగానీ.. రత్నరాశులతో కాదని దీని అర్థం.

దేవుడు మన తృప్తి కోసం భుజిస్తున్నాడుగానీ ఆయనకు ఆకలి ఉంటుందా. భగవంతుడు 'దృష్ట్యా తృప్యతి' అన్నది మనమెరిగినదే. మనం సమర్పించినదానిని ఆ స్వామి అలా చూపులతోనే స్వీకరించి ఆఘ్రాణిస్తాడు. దానిని తన ప్రసాదంగా మారుస్తాడు. విద్యార్థి పద్య భాగాన్ని కంఠస్థం చేసిన తరువాత కూడా ఆ పాఠం, పాఠ్యాంశములో ఏ విధంగా మార్పు ఉండదో అదే విధంగా మనం సమర్పించిన భోజ్య పదార్థాలనైనా భగవంతుడు స్వీకరించాక పరిమాణంలో ఎలాంటి మార్పులూ ఉండవు. పైగా అది ప్రసాదంగా పరమోత్కృష్టంగా పరిణతి చెంది భక్తులకు కృతార్థత చేకూరుస్తుంది.

# దైవానుగ్రహం పొందాలంటే...

అత్యంత శుభప్రద మాసమైన రమజాన్‌కు అనేక విశిష్టతలు ఉన్నాయి. పవిత్ర అంతిమ దివ్య ఖుర్ఆన్, జకాత్ దానాలు అవతరించినదీ, రోజా వ్రతాన్ని ముస్లింలకు విధిగా నిర్ణయించినదీ, వెయ్యి మాసాల కన్నా విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్‌ను కలిగి ఉన్నదీ, ఫిత్రా ఆదేశాలు అమలులోకి వచ్చినదీ, తరావీహ్ నమాజులు ఆచరించేదీ ఈ నెలలోనే. పవిత్రమైన ఈ మాసంలో ఎవరు ధర్మనిష్ఠతో, ఆత్మ పరిశీలనతో, పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో, వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు.

ఫ మహమ్మద్ వహీదుద్దీన్

### సహనం, నిగ్రహం పాటించాలి

రమజాన్ మాసం సహనాన్నీ, నిగ్రహాన్నీ పాటించవలసిన నెల. సహనానికి ప్రతిఫలం స్వర్గం. సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాలి. ఆరాధనలు, ఉపవాసాలు, గ్రంథ పారాయణలు మనిషి ఆంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచించే తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మనిషి ప్రవర్తనలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్ఠ, సదాచారం చోటు చేసుకుంటాయి. మానవాళి సర్వతోముఖాభివృద్ధికి, ఆధ్యాత్మికతకూ రమజాన్ మాసం దారి చూపిస్తుంది.

### ఖుర్ఆన్ ఆవతరణ

విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్ఆన్‌ను మానవాళికి ఈ మాసం అందించింది. ఖుర్ఆన్ అవతరణ సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యాపోషకులుగా, క్రమశిక్షణ దురంధరులుగా, సంస్కారవంతులుగా చేసింది. బాధితుల కోసం, అణగారిన వారికోసం పోరాడేలా మనుషుల్ని తీర్చిదిద్దింది. అవసరార్థుల కోసం ప్రేరణాత్మకమైన, విప్లవాత్మకమైన జీవన విధానాన్నీ, నిరాడంబరమైన నైతిక జీవితాన్నీ ప్రపంచానికి అందించింది.

'సదఖా' అంటే దాన ధర్మాలు: "విశ్వసించిన ప్రజలారా! మీరు సంపాదించిన ధనంలో, మేము మీకొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలో మేలైన భాగాన్ని దైవమార్గంలో ఖర్చు పెట్టండి. (పవిత్ర అంతిమ దివ్య ఖుర్ఆన్ 2.:267)

"అల్లాహ్ ప్రజలపై సదఖాను విధించాడు. అది ధనికుల నుంచి వసూలు చేసి, నిరుపేదలకు తిరిగి అందజేయడం జరుగుతుంది" అని అంతిమ దైవప్రవక్త ప్రబోధించారు.

### తరావీహ్ నమాజ్:

రమజాన్ నెలలో తరావీహ్ నమాజ్ పుణ్యం రీత్యా ఎంతో ఘనమైనది. దాన్ని నెరవేర్చాల్సిందిగా హదీసుల్లో తాఖీదు చేయడం జరిగింది. అప్పట్లో అది కేవలం నఫిల్ నమాజు మాత్రమే. దాన్నే 'రమజాన్ నమాజు'గా పేర్కొన్నారు. తరువాత కాలంలో అది 'తరావీహ్ నమాజు'గా నామాంతరం చెందింది. 'తరావీహ్' అనేది 'తర్వీహ్' అనే పదానికి బహువచనం. దానికి 'విశ్రాంతి', 'విరామం' అని అర్థం. మహా ప్రవక్త అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. నాలుగు రకాతులు చేశాక, కాసేపు విశ్రాంతి తీసుకొనేవారు.

### లైలతుల్ ఖద్ర్:

'లైలతుల్ ఖద్ర్' అంటే 'సౌభాగ్యాల, దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి' లేదా 'అదృష్టాలను మెరుగుపరిచే లేదా వాటిని చెరిపివేసే రాత్రి' అని అర్థం. రమజాన్ చివరి పది రాత్రులలోని బేసి రాత్రులు 21, 23, 25, 27, 29 రాత్రులను 'లలైతుల్ ఖద్ర్'గా పాటిస్తారు.

### ఏతెకాఫ్:

రమజాన్ మాసంలోని చివరి పదిరోజులు ఒక నిర్ణీత సమయంలో దైనందిన కార్యక్రమాలన్నిటికీ దూరమై, ఉపవాసంతో మస్జిద్‌లోనే ఉండి, తన హృదయాన్నీ, ఆత్మనూ కలిపి ఏకాగ్రతలో



మునిగిపోవడమే 'ఏతెకాఫ్'. దైవ ప్రవక్త ఈ మాసంలోని చివరి పదిరోజులూ ఏతెకాఫ్ చేసేవారు.

### 'తఖ్వా' (దైవభీతి) అంటే ఏమిటి?

పవిత్ర రమజాన్ మాసం వచ్చిందంటే విశ్వాసి హృదయం నిష్ఠతో, తఖ్వా (దైవభక్తి)తో నిండిపోతుంది. దైవ ప్రవక్త తన ఛాతీ వైపు చూపుతూ మూడుసార్లు "అత్తక్వా హాహునా" అని అన్నారు. అంటే అది హృదయంలో ఉంటుందని అర్థం.

**ఉపవాస విధి:** ఉపవాసాన్ని అరబ్ భాషలో 'సౌమ్' అంటారు. 'ఆగిపోవడం', 'నియంత్రించుకోవడం' అని ఆ పదానికి అర్థం. ఈ నెలలో ఆహార పదార్థాలకు కొంచెం దూరంగా ఉండడమే కాదు, తమను తాము చెడు నుంచీ దూరంగా ఉంచుకోవాలి.

**సహరీ అంటే...:** రాత్రి నలుపురేఖల నుంచి ఉషోదయపు ధవళ రేఖలు ప్రస్ఫుటం అయ్యే వరకూ ఏదైనా తినవచ్చు, తాగవచ్చు. తరువాత వీటన్నిటినీ త్యజించి, చీకటి పడే వరకూ ఉపవాసాన్ని కొనసాగించి, పూర్తి చేయాలి. ఆ ఉపవాస ప్రారంభ సమయాన్ని 'సహరీ' అంటారు.

**ఇఫ్తార్ అంటే...:** సూర్యుడు అస్తమించిన తరువాత ఉపవాసాన్ని విరమించడాన్ని 'ఇఫ్తార్' అంటారు. సూర్యుడు అస్తమించినట్టు తెలిస్తే, ఉపవాసాన్ని వెంటనే విరమించాలి. అనవసరంగా ఆలస్యం చెయ్యడం ధర్మ సమ్మతం కాదు.

**ఫిత్రా... నిరుపేదల హక్కు:** ఫిత్రా దానం పేదల పాలిట పెన్నిధి. వారు పండగ పూట పస్తులు ఉండకుండా, అందరితో పాటు వారు కూడా సంతోషంగా గడపడం కోసం దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. మొదటిది విశ్వాసి ఫిత్రా చెల్లించి, తన ఆనందాన్ని ప్రటిస్తూ, అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొంటాడు. రెండవది: ఉపవాస స్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరం అవుతాయి. మూడవది: ఇది నిరుపేదల ఇళ్ళలో సంతోషాన్నీ, ఆనందాన్నీ నింపుతుంది. వారు సంతోషంగా పండగ జరుపుకోవడానికి ఉపయోగపడుతుంది.

**అసమానతలను తొలగించే సాధనం జకాత్:** 'జకాత్ అనే' మాట 'జక' నుంచి వచ్చింది. 'జక' అంటే 'పెరగడం', 'ఎదగడం', 'వృద్ధి చెందడం', 'వ్యాపించడం' అనే అర్థాలు ఉన్నాయి. ఇస్లాంలోని అయిదు మూల స్తంభాలలో జకాత్ ఒకటి. 'జకాత్' అంటే ప్రతి ధనవంతుడు తన ధనంలోంచి కొంత భాగాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత మొత్తంలోంచి, నిర్ణీత ప్రజలకు ఇచ్చే ధనమే జకాత్.

# క్షమించమని కోరదాం!

**యేసు ప్రతిపాదించిన, బోధించిన క్షమ, ప్రేమ సిద్ధాంతం 'సూక్ష్మ స్థాయిలో వ్యక్తిని, అతని ద్వారా మరో వ్యక్తిని!' అన్న అత్యంత ఆచరణాత్మక విధానంలో క్షేత్ర స్థాయి నుండే ఉద్యమంగా నిర్మితమయింది. అది మొత్తం సమాజమంతా వ్యాపించాలన్నదే యేసు ప్రభువు ఆత్మీయ వ్యూహం.**

చాలాసార్లు అవిశ్వాసమే పాపం చెయ్యడానికి మూలకారణమవుతుంది. యూదా ఇస్కరియోతు అనే శిష్యుడు యేసుప్రభువును ముప్పై వెండి నాణేలకు అమ్మేయడానికి కారణం, మూడున్నరేళ్లు ఆయనతో కలిసి జీవించినా ప్రభువుపట్ల, ఆయన బోధలపట్ల అతనికి విశ్వాసం కలుగకపోవడమే! అందుకే అతను ప్రభువుకు ద్రోహం ఒడిగట్టి, పాపం చేశాడు. యేసుక్రీస్తుకు ఉన్న ప్రజాదరణ, జనాకర్షణ శక్తి సాయంతో రోమా సామ్రాజ్యాన్ని ఎలా కూలదోయాలన్న దురాశే తప్ప ... పగ, ప్రతీకారం, హింసావాదంతో నిండిన లోకాన్ని ప్రేమ, క్షమాపణతో నింపి ఒక దైవరాజ్యాన్ని సృష్టించాలన్న సదాశయంతో సాగుతున్న యేసుప్రభువు ఆత్మీయోద్యమ సన్నాహాలు, ప్రయాస అంత సన్నిహితంగా ఉన్నా యూదా బుర్రకు ఎక్కలేదు. రోమా సామ్రాజ్యాన్ని కూలదోస్తే మొత్తం సమాజం మారిపోతుందా? ప్రజలంతా శాంతితో నిండిపోతారా? అంతకన్నా దుర్మార్గమైన, దౌర్జన్యపూరితమైన మరో సామ్రాజ్యం వస్తుంది. కాని ప్రజల ఇక్కట్లు మాత్రం తీరవు, వారి పరిస్థితులు మారవు కదా? 'తిరుగుబాటుతో, దురాక్రమణతో, దౌర్జన్యంతో, హింసాత్మకతతో, అధికారంతో, ఆయుధాలతో సామ్రాజ్యాల్ని నిర్మించాలి కానీ, క్షమాపణ, ప్రేమతో నిర్మించడమేమిటి? అవి బలహీనుల లక్షణాలు కదా? ఇంతేనా ఇతనికి తెలిసింది?' అనుకున్నాడు యూదా. యేసు చెడ్డవాడని అతను ఎప్పుడూ అనుకోలేదు.

కాకపోతే ఆయన బలహీనుడు, ఆయనవి రోమా మహా సామ్రాజ్యం ముందు దూదిలాగా తేలిపోయే సిద్ధాంతాలనుకున్నాడు. యేసు వల్ల ఇక లాభం లేదనుకొని ఆయన్ని అమ్మేశాడు. పైగా రోమా పాలకులు, యూదు మత నాయకులు కుమ్మక్కై యేసుకు మరణ శిక్ష విధిస్తారని కూడా అతడు అనుకోలేదు. ఎందుకంటే యూదు లేఖనాలు బాగా ఎరిగిన మేధావిగా... మరణశిక్షకు తగిన నేరమేదీ యేసు ప్రభువు ఏమీ చెయ్యలేదని యూదాకు బాగా తెలుసు. కాని ఆయనకు మరణ శిక్ష విధించి అత్యంత క్రూరంగా శిలువ వేసి అమలు జరుపుతుంటే, కొరడాలతో కొట్టేవారిని, మొహం మీద ఉమ్మేసేవారిని, అన్యాయంగా దుయ్యబట్టేవారిని అంతకన్నా దౌర్జన్యపూరితంగా ఎదురాడి దూషించడం ఎంత సులభమో, 'వారిని క్షమించ'మంటూ దేవుణ్ణి ప్రార్థించడం ఎంత కష్టమో కొద్ది గంటల్లోనే అతనికి అర్థం అయింది!! తాను



చేసిన దానికి చింతిస్తూ వెంటనే యూదు అధికారుల వద్దకు పరుగెత్తుకెళ్లి, నేను నిరపరాధి రక్తాన్ని చిందించానంటూ, ఆ ముప్పై నాణేలు వారికి తిరిగి ఇచ్చేసి, ఎంతగా ప్రాధేయపడినా లాభం లేకపోయింది. అప్పటికే బాగా ఆలస్యమైందని గ్రహించి, తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదన్న భావనతో యూదా ఉరివేసుకొని చనిపోయాడు.

ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!

**ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!**

మరో శిష్యుడైన పేతురు ఈ విషయంలోనే యూదా కన్నా తెలివైనవాడు, ఆత్మీయ పరిజ్ఞానం కలవాడినని నిరూపించుకున్నాడు. యేసు ఎవరో తాను ఎరుగనంటూ ఆ రాత్రి కోడి కూయక ముందు ముమ్మారు బొంకిన పేతురు... ప్రభువు చూసిన ఒక్క చూపుతో తన పాపాన్ని తెలుసుకొని, సంతాపపడి, బయటికి వెళ్లి విలపిస్తూ ఏడ్చాడు (లూకా 22:62) తప్పు చేశానని యూదా బాధపడ్డాడు. తాను పాపం చేశానని పేతురు పశ్చాత్తాపంతో ఏడ్చాడు. అదే వారిద్దరికీ తేడా. క్షమాపణకు అదే అర్హత! గొప్ప మేధావి అయినా యూదాకు యేసు బోధల ఆంతర్యం, ప్రభువు హృదయం అర్థం కాలేదు. కాని పామరుడైనా యేసు హృదయాన్ని అర్థం చేసుకున్న పేతురు ప్రభువు సామ్రాజ్యంలో భాగం అయ్యాడు. యేసు హృదయం అర్థం కాకపోతే ఆయన ఉద్యమంలో భాగం కాలేము.. ఆయన ఉద్యమంలో భాగం కాకుండా విశ్వాసులం అసలే కాలేము.

### తిరుమల అటవీ ప్రాంతంలో

# భారి అగ్నిప్రమాదం

**వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చిన టిటిడి అటవీశాఖ సిబ్బంది**

తిరుమల ఏప్రిల్ 19 (వెలుతురు): తిరుమలకు మూడు కిలోమీటర్ల దూరంలోని పార్వేటు మండపం సమీపంలోని తిరుమల అటవీ ప్రాంతంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. మంటలను గమనించిన టిటిడి అటవీశాఖ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి



తెచ్చారు. డీఎఫ్ఓ, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, వాటర్ ట్యాంక్‌లతో ఘటనాస్థలికి వెళ్లి మంటలను ఆర్పారు. అగ్ని ప్రమాదంలో శ్రీ గంధం చెట్లతో సహా అనేక వృక్షాలు దగ్ధమయ్యాయి. దీనికి కారణం ఇంకా తెలియరాలేదు. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడమే కారణమని అధికారులు అనుమానిస్తున్నారు.

### ఓటేసిన ప్రపంచంలోనే

# అత్యంత పొట్టి మహిళ

**ఆదర్శంగా నిలిచిన జ్యోతి ఆమ్గే**

**చదువుకున్న స్కూలులోనే ఓటుహక్కు**

నాగ్‌పూర్,ఏప్రిల్ 19 (వెలుతురు): లోక్‌సభ తొలిదశ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరారు. సాధారణ పౌరులతో పాటు సినీ నటులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ఓటుహక్కు




వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ప్రపంచం లోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి అందరితో పాటు క్యూ లైన్‌లో నిలుచుని ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఓటు వేయాలని, ఓటుహక్కు దేశ పౌరులుగా మన బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. తనతో పాటు తన కుటుంబసభ్యులంతా ఓటుహక్కు వినియోగించుకున్నానని చెప్పారు. తాను చదువుకున్న స్కూలులోనే ఓటు వేసినట్లు తెలిపారు.

# కిషన్ రెడ్డికి మనుషులు మాత్రమే తెలుసు

**మతం, కులం రంగు లేదు: ఈటల**

హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు): కిషన్ రెడ్డికి మతం, కులం, రంగు లేదు.. ఆయనకు మనుషులు మాత్రమే తెలుసని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సభలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఎంపీ లక్ష్మణ్, ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కిషన్ రెడ్డికి మనుషులు మాత్రమే తెలుసు.. మతం, కులం రంగు లేదని అన్నారు. 2004 నుంచి 2014 వరకు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోకుండా నేను కిషన్ రెడ్డి ఇద్దరం గెలిచామన్నారు. 2019లో ఆయన తప్పిపోయాడు.. నేను మొన్న తప్పిపోయా అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయలను భుజం మీద పెట్టుకుని నడిపిస్తున్నాడు కిషన్ రెడ్డి అని తెలిపారు.కిషన్ రెడ్డికి మతం కులం రంగు లేదు.. ఆయనకు మనుషులు మాత్రమే తెలుసన్నారు. ప్రజల కోసం ఆయన నిరంతరం కష్టపడుతాడని తెలిపారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు నాకు ప్రజా సమస్యల మీద లెటర్స్ ఇచ్చే వాడని తెలిపారు. కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నానని ఈటల పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో 11వ స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి రావడం నరేంద్ర మోడీ కృషికి నిదర్శనమని అన్నారు. ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తే ప్రపంచంలోనే మూడో స్థానానికి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారతదేశాన్ని పట్టించుకునే వారు లేరు. కానీ నేడు ప్రపంచం మొత్తం మోడీ వైపు చూస్తోందని, దేశాల మధ్య యుద్ధాల నివారణకు కూడా మన మోడీని ఆశ్రయించడం మన భారతీయులందరికీ గర్వకారణమని తెలిపారు.

### మన గుర్తింపు హిందువు

# అని గర్వంగా చెప్పాలి

**ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు**

నాగ్‌పూర్,ఏప్రిల్19(వెలుతురు): దేశ ప్రజల్లో మన గుర్తింపు గురించి అవగాహన కొరవడిందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో గురువారం జరిగిన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రజలు తమ గుర్తింపు హిందువు అని గర్వంగా గుర్తించాలని ఆయన అన్నారు. "మళ్లీ మళ్లీ ఎవరో రావడం వల్ల మన తప్పుల వల్ల బానిసలుగా మారుతాము. దీనిని పరిష్కరించాలి. ఈ ప్రాథమిక తప్పులకు చికిత్స చేయాలి. లేకుంటే ఇలాంటివి జరుగతూనే ఉంటాయి." అని ఆయన అన్నారు.దేశం మొత్తం సమాజాన్ని కలిపి ఉంచాల్సిన అవసరం ఉందని, తద్వారా మన గుర్తింపు గురించి మనం స్పష్టంగా ఉండగలమని అన్నారు. అవగాహన లేని కారణంగా మన దేశంలో మనం ఎవరు.. మనవారు ఎవరు, మన గుర్తింపు గురించి స్పష్టత లేదని, అనేక ఏళ్ల బానిసత్వం కారణంగా, మానసిక అణచివేతకు గురయ్యామని చెప్పారు. మనందరిని ఏకం చేసే ఉమ్మడి సూత్రంతో మొత్తం సమాజాన్ని వ్యవస్థీకరించాలన్నారు. మన గుర్తింపును స్పష్టంగా తెలుసుకోవాలి, ప్రపంచానికి కూడా చెప్పాలి. మనం ఎవరమో మనకు తెలిస్తే మన గుర్తింపు కూడా తెలుస్తుందని అన్నారు. హిందువులం, మనం హిందువులమని గర్వంగా చెప్పుకోవాలని అన్నారు.

# వారికి ఓటేస్తే పథకాలన్నీ గల్లంతే

**దోచుకోవడానికి కూటమిగా వస్తున్న నేతలు**

**రాష్ట్ర భవిష్యత్ కోసం వైసిపినే గెలిపించాలి**

**ఫ్యాన్‌కు ఓటేస్తేనే పెన్షన్లు వస్తాయి**

**ప్యాకేజీ స్టార్ మాటలు నమ్మకండి**

**పెళ్లిళ్లతో వ్యవస్థను అవమానించిన పవన్**

**బాబు కూటమితో జాగ్రత్త సుమా అన్న జగన్**

**కాకినాడ మేం సిద్ధం సభలో బాబుపై వ్యంగ్యాస్త్రాలు**

కాకినాడ,ఏప్రిల్19(వెలుతురు): ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని , పొరపాటున చంద్రబాబు కూటమికి ఓటేస్తే పథకాలన్నీ రద్దు అవుతాయని ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రజలను హెచ్చరించారు. చంద్రబాబు సాధ్యం కాని హామీలిస్తున్నాడని విమర్శించారు. రాష్టాన్ని దోచుకునేందుకు కూటమిగా ఏర్పడ్డారని ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లాలో జరుగుతున్న మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైసీపీని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పశుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు. 2014లో కూటమి తరపున పోటీ చేసి ఇచ్చిన రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ, అర్హులైన వారికి మూడుసెంట్ల స్థలం ఇవ్వలేదని, సింగపూర్‌కు మించి నగరాలను నిర్మించలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు వద్ద ప్యాకేజీలు తీసుకున్నారని దుయ్యబట్టారు. పెళ్లిళ్ల పేరిట వివాహవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని అన్నారు. జ్వరం వచ్చినా హైదరాబాద్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటూ పిఠాపురాన్ని అవమాన పరుస్తున్నాడని పేర్కొన్నారు. బాబు ప్రయోజనం కోసం సొంత పార్టీ అభ్యర్థులను సైతం మార్చివేస్తు న్నాడని ఆరోపించారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్ పాలన అని మండిపడ్డారు. రెండు ఓట్లు ఫ్యాన్ మీద వేస్తే జగన్ మార్క్ పాలన కొనసాగుతోందన్నారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సెటైర్లు వేశారు. చంద్రబాబు సిట్ అంటే.. సిట్.. స్టాండ్ అంటే స్టాండ్ అన్నట్లుగా దత్తపుత్రుడి పరిస్థితి ఉంటుందని విమర్శించారు. కాకినాడలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన మేమంతా సభలో పాల్గొన్న వైఎస్ జగన్.. బాబు ఏం చెప్పినా జీహుజూర్ అంటూ ప్యాకేజిస్టార్ ఉంటాడని ఎద్దేవా చేశారు. టీడీపీతో జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకోవడంపైనా జగన్ విమర్శలు గుప్పించారు. ఇది వ్యక్తిత్వం ఉన్న పార్టీలు కలిస్తే ఏర్పడిన కూటమి కాదని.. మిగతా పార్టీల్లోకి చంద్రబాబు తన మనుషులను పంపితే ఏర్పడిన కూటమి విమర్శించారు. దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు.. దత్తపుత్రుడికి ఎన్ని టికెట్లు ఇవ్వాలో.. ఆ టికెట్లలో ఎవరు పోటీ చేయాలో.. చివరకు ఆ ప్యాకేజి స్టార్ కూడా ఎక్కడ పోటీ చేయాలో కూడా చంద్రబాబు నిర్ణయిస్తేనే ఏర్పడిన పొత్తు అని అన్నారు. ఆ ప్యాకేజిస్టార్‌ను భీమవరం అంటే భీమవరం.. గాజువాక అంటే గాజువాక.. పిఠాపురం అంటే పిఠాపురం.. ఇలా బాబు తన ప్రయోజనం కోసం ఎక్కడ నిలబడాలంటే అక్కడ నిలబడతాడని విమర్శించారు. చంద్రబాబు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్, జగన్‌ను తిట్టు అంటే తిట్టు.. కొట్టు అంటే కొట్టు.. అన్నట్లు ప్యాకేజి స్టార్ పరిస్థితి ఉందని జగన్ విమర్శించారు. దత్తపుత్రుడా నీకు ఇచ్చేది 80 కాదు 20 సీట్లే అంటే దానికి కూడా జీ హుజూర్ అని ప్యాకేజి స్టార్ అన్నాడని ఎద్దేవా చేశారు. రాష్టాన్ని హోల్‌సేల్‌గా దోచుకునేందుకు.. దోచుకునేది పంచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తుంటే.. కులాన్ని హోల్‌సేల్‌గా బాబుకు అమ్మేయగలననే భ్రమతో ప్యాకేజి స్టార్ రాజకీయం చేస్తున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్యాకేజి స్టార్‌కు మన రాష్ట్రం అంటే ఎంతో చులకన అని అన్నారు. జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోయే అంత చులకన అని విమర్శించారు. ఇంతకుముందు ప్యాకేజిస్టార్‌కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడు అయ్యాయి.. ఇప్పుడు పిఠాపురం నాలుగోది అని.. ఏ ప్రాంతమైనా ప్రేమ ఉండదని అన్నారు. ఈ మ్యారేజి స్టార్‌కు ఏ భార్య అయినా ప్రేమ ఉండదని పేర్కొన్నారు. పెళ్లిళ్లే కాదు.. ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయని అన్నారు. ఏ ప్రాంతంపైనా ప్యాకేజి స్టార్‌కు ప్రేమ ఉండదని అన్నారు. ' పెళ్లికి పిఠాపురం వెళ్తూ వెనుకటికి ఒకడు పిల్లికి సంకల పెట్టుకుని వెళ్లాడు అనేది ఒక సామెత.. ఆ పిల్లిని సంకల పెట్టుకుని వెళ్లింది ఎవరనేది ఇప్పటిదాకా ఎవరికీ అర్థం కాలేదు. కానీ ఇప్పుడు అర్థమయ్యింది.. చంద్రబాబు తన చంకన ఉన్న పిల్లిని ఇప్పుడు పిఠాపురంలో వదిలాడు అని. ఇదీ గాజు గ్లాసు పరిస్థితి' అని ఎద్దేవా చేశారు. ఈ గ్లాసుతో గటగట తాగేది చంద్రబాబు.. దాన్ని తోమి.. తుడిచి.. బాబుకు మళ్లీ అందించేది మాత్రం ఈ ప్యాకేజి స్టార్ అని ఎద్దేవా చేశారు.

# పాలమూరుకు పట్టిన దరిద్రం కాంగ్రెస్

- నాలుగు నెలలకే రేవంత్ కండ్లు నెత్తికెక్కాయ్
- సాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే
- గ్యారంటీలు అమలు చేయకుంటే బండకేసి కొడతారు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, (వెలుతురు): అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే రేవంత్ కండ్లు నెత్తికెక్కాయ్ అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుక మందమెక్కి కన్నుమిన్ను కానరాక నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నడు..పాలమూరుకు పట్టిన దరిద్రమే కాంగ్రెస్ పార్టీ



అని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలు పాలించి పాలమూరును వలసల జిల్లాగా చేసింది...14 లక్షల మంది వలసలకు కారణ మైంది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి జూరాల, కేఎల్ఐ కింద 13 వేల ఎకరాలు మినహా ఉమ్మడి పాలమూరులో ఎక్కడా సాగునీళ్లు ఇచ్చింది లేదన్నారు. 2006లో జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లు పూర్తయితే 2014 వరకు వాటిని గాలికి వదిలేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2014లో కేసీఆర్ వచ్చాక రెండేళ్లలో పాలమూరు జిల్లాలోని అన్ని పెండిరగ్ ప్రాజెక్టుల ను పూర్తి చేసి సాగునీళ్లు అందించారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే జనం కాంగ్రెస్‌ను బండకేసి కొడతారు .. పంట నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు కూడా కాంగ్రెస్ నాయకుల కు తీరికలేదా అని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మోదీకి ఇచ్చిన వినతి పత్రంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా అంశం పేర్కొనని రేవంత్ పాలమూరు ఎత్తిపోత ల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

# రేపు టిడిపి అభ్యర్థులకు బి ఫారాల అందచేత

**నేడు బాబు జన్మదినం సందర్భగా నెల్లూరులో మకాం**

**కొన్ని సీట్లలో మార్పులతో పెరుగుతున్న అసంతృప్తులు**

అమరావతి,ఏప్రిల్19(వెలుతురు): టీడీపీ నాయకత్వం తమ అభ్యర్థులకు బీ ఫారాలను ఈ నెల ఆదివారం పంపిణీ చేయనుంది. తమ అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులను ఆ రోజున కేంద్ర కార్యాలయానికి పిలిపించి ఇవ్వాలని నిర్ణయించారు. అదే రోజు వారితో ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. కాగా.. శనివారం చంద్రబాబు పుట్టినరోజు. ఆయన ఆ రోజు నెల్లూరు జిల్లాలో ప్రజా గళం సభల్లో పాల్గొననున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. సర్వేపల్లి, ఆత్మకూరు, గూడూరు నియోజకవర్గాల్లో ఆయన సభలు ఉంటాయని అంటున్నారు. ఇప్పటివరకూ రోజుకు రెండు సభలు పెడుతున్నారు. ఆ రోజు మాత్రం మూడు పెట్టే ఆలోచన నడుస్తోంది.పోలింగ్ ముగిసేలోపు అసెంబ్లీ అభ్యర్థులు తమ పరిధిలోని ప్రతిఇంటికీ కనీసం నాలుగుసార్లు వెళ్లాలని చంద్రబాబు నిర్దేశిరచారు. పార్టీ ఇచ్చిన హామీలను వారికి వివరించాలని పార్టీ జోనల్ ఇన్‌చార్జులతో భేటీలో ఆదేశించారు. 'అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లేలా చూడాల్సిన బాధ్యత మీది. జనసేన, బీజేపీ పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలి. అవి మన సొంత నియోజకవర్గాలుగా భావించి ఆ అభ్యర్థులను గెలిపించి తీసుకురావాలి. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి. ఈనెల రోజులూ పార్టీ పర్యవేక్షక యంత్రాంగం 24 నాలుగు గంటలూ పనిచేయాలని నిర్దేశించారు. ఇకపోతే పొత్తుల కారణంగా టిడిపిలో అందరికీ సర్దుబాట్లు కష్టంగా మారయి. గతంలో ప్రకటించిన వారిలో నలుగురు అసెంబ్లీ అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ మార్చింది.
తాజా మార్పుల ప్రకారం నరసాపురం సిటింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు అదే జిల్లా పరిధిలోని ఉండి అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఆ ఎంపీ స్థానం పొత్తులో బీజేపీకి వెళ్లింది. రఘురామ కోసం ఆ సీటును తమకివ్వాలని చంద్రబాబు కోరినా బీజేపీ నాయకత్వం సమ్మతించలేదు. తమ అభ్యర్థి శ్రీనివాస వర్మకు గురువారం బీ-ఫాం కూడా అందజేసింది. దీంతో రఘురామను ఉండి అసెంబ్లీ స్థానంలో పోటీ చేయించాలని చంద్రబాబు నిర్ణయించారు. అక్కడ టీడీపీ తమ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజును ఇదివరకే ప్రకటించింది. ఆయనకు నచ్చజెప్పి పోటీ నుంచి



విరమింపజేసే బాధ్యతను చంద్రబాబు తమ పార్టీ నేతలకు అప్పగించారు. ఈ క్రమంలో రామరాజును పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు. అనకాపల్లి జిల్లాలోని మాడుగులలో కూడా టీడీపీ తమ అభ్యర్థిని మార్చింది. ఇక్కడ అంతకు ముందు ప్రవాసాంధ్రుడు పైలా ప్రసాదరావుకు సీటిచ్చారు. కానీ ఆయన క్షేత్ర స్థాయిలో ప్రచారంలో వెనుకబడ్డారని అధినాయకత్వానికి నివేదికలు అందాయి. దీంతో ఆయన్ను మార్చి సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర(ఎస్సీ)లో ప్రస్తుత అభ్యర్థి అనిల్ కుమార్‌ను మార్చాలని నిర్ణయించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి వర్గం గట్టిగా వ్యతిరేకిస్తోంది. ఈ సీటును పార్టీ దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు ఇవ్వనున్నారు. ఈయనది అనంతపురం జిల్లాయే. ఈయన్ను తొలుత బాపట్ల (ఎస్సీ) లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించాలనుకున్నా.. కుదరలేదు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డిని కూడా మార్చబోతున్నారు. ఆయన ప్రచార రంగంలో వెనుకబడిపోయారు. పైగా ప్రత్యర్థి శిబిరంతో ఆయనకు వ్యాపార సంబంధాలున్నాయన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. దీంతో అభ్యర్థిని మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యామ్నాయంగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేశ్ సతీమణి సరళారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, చిప్ తయారీ బహుళ జాతి సంస్థలో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న కొండా నరేంద్ర పేర్లు వినిపిస్తున్నాయి. ఇకపోతే ఏలూరు జిల్లా దెందులూరు అసెంబ్లీ స్థానంపై ఉత్కంఠ నెలకొంది. తమకు ఇచ్చిన అనపర్తి సీటును టీడీపీకి తిరిగి ఇవ్వాలంటే తమకు దెందులూరు ఇవ్వాలని బీజేపీ నాయకత్వం షరతు విధించింది. అయితే ఇక్కడ టీడీపీ ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ ఒత్తిడితో ప్రభాకర్‌కు నచ్చజెప్పడానికి టీడీపీ నాయకత్వం పార్టీ నేతలను ఆయన వద్దకు పంపింది. కానీ ఆయన తప్పుకోవడానికి ఇష్టపడలేదు. అక్కడి పార్టీ నేతలు కూడా ఆయనకే గట్టిగా మద్దతిస్తున్నారు. ఏలూరు లోక్‌సభ అభ్యర్థి పుట్టా మహేశ్ యాదవ్ సైతం చింతమనేనిని మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇంకో 3-4 స్థానాల్లో మార్పులు చేయాలని టీడీపీ నాయకత్వం యోచిస్తోంది.

కడప జిల్లా కమలాపురం, తిరుపతి జిల్లా వెంకటగిరిలో పార్టీ ఇన్‌చార్జులకు బదులు వారి పిల్లలకు టికెట్లు ఇచ్చారు. ఈ రెండు చోట్లా తిరిగి వారి తండ్రులకే ఇస్తే బాగుంటుందని సూచనలు వచ్చాయి. మార్పులు ఏవైనా ఉంటే శనివారం నాటికి స్పష్టత వస్తుందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

# సెర్ప్ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

**అందిరినీ విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆదేశం**

హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు): ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్దిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో వారికి ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్దిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు. ఇది బహిర్గతం కావడంతో వెంకట్రామి రెడ్డి, రవీందర్ రెడ్డిపై కేసు నమోదైంది. అయితే, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభల్లో పాల్గొనడంపై ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాలతో కలెక్టర్ మను చౌదరి ఆ ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు చేపట్టారు.
సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులను సీసీ టీవీ ఆధారంగా గుర్తించారు. మొత్తం 106 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. వారిలో 38 మంది సెర్ప్ ఉద్యోగులు, 68 మంది ఉపాధి హామీ ఉద్యోగులు ఉన్నారు. వీరు ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేయగా తాజాగా ఊరట లభించింది.

# తెలంగానలో భారీగా నామినేషన్లు

**ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల దాఖలు**

హైదరాబాద్,ఏప్రిల్19(వెలుతురు): తెలంగాణలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఊపందుకుంది. వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. భారీ ర్యాలీలతో హోరెత్తించారు. కరీంనగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరపున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నిజామబాద్‌లో ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నిజామాబాద్ భాజపా అభ్యర్థి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com